కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు
గాజువాక, స్టీల్‌ప్లాంట్ ప్రాంతాలకు
విలేఖరులు కావలెను.
సెల్: 8247526179

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 32 విశాఖపట్నం, 07 నవంబరు 2023 మంగళవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## జనావాసాలు, హైవే, పెట్రోల్ బంక్ పక్కనే బాణాసంచా అక్రమ దందా

● కన్నెత్తి చూడని జిల్లా యంత్రాంగం ● కాసులతో కళ్లు మూసుకున్న కిందిస్థాయి అధికారులు ● షీలానగర్ మచ్చుకతునక


ఫైల్ ఫొటో

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విశాఖ పట్నం మహా నగరంలో దీపావళి పండుగ సంద ర్భంగా కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుంది. ప్రభుత్వఅధికారులు పండుగ వారం రోజులు, వారి వెపు కన్నెత్తి చూడకుండా ఉంటే చాలు, ఇరు వర్గాలకు పండుగే పండుగ.

1. విశాఖపట్నం జిల్లా సరిహద్దు ప్రాంతాలలోని బాణ సంచా తయారి కేంద్ర ల ద్వారా, భారీగా తరలిస్తున్న, మందు గుండు సామాగ్రి కీ ఎలాంటి భద్రత పరమైన తయారీ విధానం లెని అతి ప్రమాదకార బాణా సంచా విక్రయ దారులు నివాస ప్రాంతాలలో నిల్వలూ చేసి విక్రయ లు చేస్తున్నారు, తమిళనాడు లోని శివ కాశి నుండీ సైతం భారీ గా బాణా సంచా ను విశాఖపట్నం వ్యాపారులు దిగుమతి చేసున్నారు. జనా వాసలా (మిగతా 2లో)

## కార్పొరేట్‌కు ధీటుగా కేజీహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన నాడు - నేడు పథకం, ప్రయివేటు కంపెనీల సీఎస్ఆర్ నిధుల సహకారంతో (మిగతా 2లో)

## ఆంధ్రప్రదేశ్‌లో దీపావళి సెలవు తేదీలో మార్పు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో దీపావళి పండుగ సెలవును ఈ నెల 13వ తేదీకి మారుస్తూ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. 13న సాధారణ సెలవుగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కేఎస్ జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకోసం సాధారణ సెలవులు, ఆప్షనల్ సెలవుల జాబితాలో స్వల్ప మార్పులు చేశారు. దీంతో ఈ నెల 13వ తేదీన (సోమవారం) ఆప్షనల్ హాలిడే బదులుగా సాధారణ సెలవుగా ప్రభుత్వం ప్రకటించింది. గతంలో ప్రభుత్వం విడుదల చేసిన సెలవుల జాబితా ప్రకారం ఈ నెల 12న (ఆదివారం) దీపావళి సెలవుగా ఉంది.

## ఢిల్లీలో 5.6 తీవ్రతతో భారీ భూకంపం

దిల్లీ: దేశ రాజధాని దిల్లీలో మరోసారి భూ ప్రకంపనలు వచ్చాయి. దాంతో ప్రజలు ఒక్కసారిగా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సోమవారం నేపాల్‌లో 5.6 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఇది మూడు రోజుల్లోనే వచ్చిన రెండో భూకంపం కావడం గమనార్హం. ఈ తీవ్రత దిల్లీతోపాటు మరికొన్ని పట్టణాలను తాకినట్లు తెలిసింది. పలు ఇళ్లు, కార్యాలయాల్లో వస్తువులు కదిలినట్లు సమాచారం. స్థానికులు తమ నివాసాలను విడిచి ఆరుబయట ఉన్న చిత్రాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో కనిపిస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యకు ఉత్తరాన 233 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది.

**ఈరోజు మధ్యాహ్నం భూకంపం సంభవించింది**

ఈరోజు మధ్యాహ్నం 4.18 గంటల (మిగతా 2లో)

## మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం

### ఆర్టీసీ గ్యారేజీల్లో నట్లు, బోల్టులకూ నిధుల్లేవు: నారా లోకేశ్



**తాడేపల్లి :** విజయవాడ బస్టాండ్‌లో జరిగిన బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

ఉదయం ముఖ్యమంత్రికి ప్రమాద ఘటనపై వివరాలను అధికారులు అందించారు. ఆర్టీబస్సు ప్రమాదవశాత్తూ ప్లాట్‌ఫాంమీదకు దూసుకుపోవడంతో ఈ ఘటన చోటుచేసుకుందని వివరించారు. ప్రమాదానికి దారితీసిన కారణాలపై విచారణ చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. ప్రమాదంలో మరణించినవారి (మిగతా 2లో)

## రోడ్డు ప్రమాదాలలో 9 మంది మృతి



వార్త (4లో)

## పల్లీలు అమ్మినంత ఈజీగా ఫేక్ సర్టిఫికెట్ల దందా

### కేజీ నుంచి పీజీ దాకా ఏదైనా చిటికెలో రెడీ




**ఏలూరు, (విశాఖ సమాచారమ్):** మంచి అవకాశం మించిన దొరకదు త్వరపడండి.. అంటూ వ్యాపార సముదాయాలు పండుగలకు తెగ ఆఫర్లు ప్రకటించేస్తుంటారు. అయితే ఇక్కడ పబ్లిక్ గా ఎలాంటి అడ్వర్టైజ్మెంట్ మాత్రం లేదు కానీ.. మీకు ఏ సర్టిఫికెట్ కావాలన్నా అక్కడ దొరుకుతుంది. మార్కెట్లో పల్లీలు అమ్మినంత ఈజీగా ఫేక్ సర్టిఫికెట్లు అమ్మేస్తున్నారు ఓ ముఠా. ఏదో సినిమాలో అన్నట్టుగా జీఎం కావాలా.. ఏజీఎం కావాలా.. టోపీ పెట్టుకునే ఉద్యోగం కావాలా.. అంటూ నిరుద్యోగులను బురిడీ కొట్టించిన సన్నివేశం మీకు గుర్తు ఉండే ఉంటుంది. సేమ్ టు సేమ్ ఇక్కడ కూడా అలానే పరిస్థితి ఉంది. కేజీ నుంచి పీజీ వరకు మీకు నచ్చిన కాలేజీలో మీరు చదివినట్లుగా మీకు సర్టిఫికెట్లు ఇచ్చేస్తారు.

ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లో వీరు ఇచ్చిన ఫేక్ సర్టిఫికెట్లు చలామణిలో ఉన్నాయి. అయితే అలాంటి ఫేక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న ముఠా ఆట కట్టించారు ఏలూరు పోలీసులు.. చింతలపూడి కేంద్రంగా జరుగుతున్న ముఠా గుట్టు రట్టు చేశారు. ఏలూరు కు చెందిన దినేష్ కంప్యూటర్ పరిజ్ఞానంలో ఎంతో అనుభవం ఉంది. చింతలపూడి కి చెందిన సోంబాబు తన పరిసర ప్రాంతాల్లోని విద్యార్థులను ఏలూరులోనీ కొన్ని కాలేజీలకు క్యాంపెయిన్లో బాగంగా కొత్తగా కాలేజీల్లో చేరాలనుకునే విద్యార్థులను జాయిన్ చేస్తుంటాడు. ఈ క్రమంలోనే దినేష్ కు సోంబాబుకు పరిచయం ఏర్పడింది. అయితే ఈ విద్యార్హత లేకుండా నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు పొందాలనే వారి వీక్నెస్సు వీరు క్యాష్ చేసుకున్నారు.

ఈ క్రమంలోనే చెన్నైలో ప్రింటర్లు, లాప్టాప్, సర్టిఫికెట్ల తయారీకి కావలసిన పేపర్లు, హెూలోగ్రామ్స్, రబ్బర్ స్టాంపులు సమకూర్చుకున్నారు. ఎవరికి ఏ కాలేజీలో చదివినట్లుగా కావాలో ఆ కాలేజీ పేరుతో లోగోలను సిద్ధం చేసి ఫేక్ సర్టిఫికెట్లను తయారు చేయడం ప్రారంభించారు. ఒక్కొక్క సర్టిఫికెట్ కు ఒక్కో రేటు ఫిక్స్ ఫిక్స్ చేసి అమ్మకాలు ప్రారంభించారు. విద్యార్హతను బట్టి రూ. 10 వేల నుండి రూ.1.50 లక్షల వరకు సర్టిఫికెట్‌లను అమ్ముతున్నారు. టెన్త్ క్లాస్ నుంచి పీజీ వరకు ఏ సర్టిఫికెట్ కావాలన్నా వారి దగ్గర లభిస్తుంది.

ఆర్థిక లావాదేవీలు ఆన్‌లైన్ ద్వారా తయారు చేస్తూ.. పోస్టు ద్వారా సర్టిఫికెట్లు (మిగతా 2లో)

## ఏపీలో వైసీపీ మరో కొత్త కార్యక్రమం



వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యం గా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుంది. దీనికోసం ప్రత్యేక కార్యాచరణ కూడా సిద్ధం చేశారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. రకరకాల కార్యక్రమాల ద్వారా పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రజల్లోనే ఉండేలా చూస్తున్నారు. నెల రోజుల క్రితం వరకూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ప్రభుత్వం.

ఆ తర్వాత జగనన్న సురక్ష కార్యక్రమం కూడా నిర్వహించింది. జగనన్న సురక్ష ద్వారా ప్రతి ఇంటిలో అవసరమైన సర్టిఫికెట్లను ఎలాంటి ఛార్జీలు లేకుండా ఉచితంగా వారం రోజుల్లో అందించింది. ఇక ప్రస్తుతం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం కొనసాగుతోంది. రాష్ట్రంలో ఉన్న కోటీ 60 లక్షల కుటుంబాలకు వైద్య పరీక్షలు నిర్వహణతో పాటు ఉచితంగా వైద్య సేవలు అందించేలా ముందుకెళ్లింది ప్రభుత్వం. ఈ నెల పదో తేదీతో ఈ కార్యక్రమం ముగియనుంది.

మరోవైపు సామాజిక సాధికార యాత్రల పేరిట బస్సు యాత్రలు కూడా కొనసాగుతున్నాయి. గత నెల 26న ప్రారంభమైన బస్సు యాత్రలు డిసెంబర్ నెలాఖరు వరకూ కొనసాగనున్నాయి. బస్సు యాత్రల ద్వారా ప్రతి రోజు మూడు నియోజకవర్గాల్లో బహిరంగ సభల ద్వారా ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని ప్రజలకు వివరిస్తున్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ నాయకులు ఈ యాత్రలో పాల్గొంటున్నారు. ఇక వీటితో పాటు మరో కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుడుతుంది ప్రభుత్వం. వై ఏపీ నీడ్స్ జగన్ పేరిట కార్యక్రమం (మిగతా 2లో)

## పోలింగ్‌కు సిద్ధమైన బస్తర్

### 12 స్థానాల్లో 60వేల మందితో భద్రత




**రాయ్‌పుర్:** మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన బస్తర్.. అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమైంది. ఛత్తీస్‌గఢ్‌లోని 20 అసెంబ్లీ స్థానాలకు తొలిదశలో మంగళవారం పోలింగ్ జరగనుండగా.. ఇందులో 12 అసెంబ్లీ సెగ్మెంట్లు బస్తర్ పరిధిలోనే ఉన్నాయి. దీంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసిన అధికారులు.. ఈ ప్రాంతంలోనే 60 వేల మంది భద్రతా సిబ్బందిని రంగంలోకి దించారు. మావోయిస్టుల ఎన్నికల బహిష్కరణ హెచ్చరికల నేపథ్యంలో డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా వారి కదలికలను పర్యవేక్షిస్తున్నారు.

మావోయిస్టుల ప్రభావిత ప్రాంతమైన బస్తర్ డివిజన్‌లో 12 అసెంబ్లీ సెగ్మెంట్లు ఉండగా మొత్తం 5304 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో 600 కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. దీంతో నిఘాను పటిష్ఠం చేసిన అధికారులు.. అక్కడ మూడంచెల భద్రతను అమలు చేస్తున్నారు. ఇక్కడ 60 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించారు. వీరిలో 40 వేల మంది సీఆర్‌పీఎఫ్, 20 వేల మంది రాష్ట్ర పోలీసులు ఉన్నారు. వీరిలో మావోయిస్టుల ఏరివేత కోసం ప్రత్యేకంగా పనిచేసే కోబ్రా యూనిట్, మహిళా కమాండోలు కూడా విధులు నిర్వర్తిస్తున్నారు.

**హెలికాప్టర్లో పోలింగ్ సిబ్బంది..** భద్రతా కారణాల దృష్ట్యా ఈ డివిజన్‌లో ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 149 పోలింగ్ స్టేషన్లను స్థానిక పోలీస్ స్టేషన్, భద్రతా క్యాంపులకు తరలించారు. పోలింగ్ నేపథ్యంలో డ్రోన్లు, హెలికాప్టర్ల సహాయంతో మావోయిస్టుల కదలికలను పర్యవేక్షించనున్నారు. వీటితోపాటు బాంబు నిర్వీర్య బృందాలు, డాగ్ స్క్వాడ్‌లను కూడా రంగంలోకి దించారు. 156 పోలింగ్ స్టేషన్లలో పోలింగ్ సిబ్బందితోపాటు ఈవీఎంలను హెలికాప్టర్ ద్వారా తరలిస్తున్నారు.

**భయం గుప్పిట్లో బస్తర్..** బస్తర్ ప్రాంతంలో ఎన్నికలకు దూరంగా ఉండాలని మావోయిస్టులు పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే నారాయణ్‌పుర్ జిల్లాలోని ఓ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న భాజపా నేతను మావోయిస్టులు హత్య చేశారు. 2018 ఎన్నికల సమయంలోనూ మావోయిస్టులు రెచ్చిపోయిన విషయం తెలిసిందే. దంతెవాడ జిల్లాలో ముగ్గురు పోలీస్ సిబ్బందితోపాటు దూరదర్శన్ కెమెరామెన్ మావోల దాడిలో చనిపోయారు. ఈ ఏడాది ఏప్రిల్‌లో 10 మంది భద్రతా (మిగతా 2లో)



## స్పందనకు 404 దరఖాస్తులు, ఫిర్యాదులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రతి సోమవారం స్పందన కార్యక్రమంలో వచ్చే అర్జీలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజలనుండి వినతులు ఫిర్యాదులు స్వీకరించారు. దరఖాస్తులకు వేగంగా సమాధానాలు ఇవ్వాలన్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్ రాజ్, ఎస్డిసి ఎ.మహేష్, డి ఆర్ డిఏ పిడి కూడా వినతులను స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి 404 దరఖాస్తులు ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### అనకాపల్లిలో ఈ నెల 9న జరుగు సామాజిక సాధికారత బస్సు యాత్ర విజయవంతం చేయండి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అనకాపల్లి శాసనసభ్యుడు గుడివాడ అమర్నాథ్ అధ్యక్షతనఈనెల 9న గురువారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో జరగనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు కోరారు. స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన పట్టణ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆరో సంవత్సరం లోనికి ప్రవేశించిన సందర్భాన్ని పురస్కరించుకొని. విజయోత్సవ కేకును కట్ చేశారు. జానకి రమరాజు ,అనకాపల్లి శ్రీ నూకాంబికమ్మ వారి దేవస్థానం చైర్మన్ కొంతాల మురళీకృష్ణ, యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బరిలోకి కొత్త పార్టీ ప్రజాప్రస్థానం





**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కదలి రండి....... మేలుకోండి....... తోట ముకుంద్ అన్నను చట్టసభకు పంపిద్దాం తోట ముకుంద్ పదవి లేనప్పుడే నిస్వార్థమైన ప్రజాసేవకు నాంది పలికారు, మన రాష్ట్రానికి ఆయన పుట్టుక ఒక వరం ఒకసారి పదవి ఇచ్చి చూద్దాం మన బతుకులను మార్చుకుందాం. సంక్షేమం, అభివృద్ధి, పేదరిక నిర్మూలనే మన ధ్యేయం ఆకలితో ఉన్నవాడికి అన్నం పెడదాం. విద్యను ప్రోత్సహించి మనిషిలో ఉన్న ప్రతిభను గ్రహించి ఉపాధిని కల్పిద్దాం అంటూ ప్రజలకు తెలియజేస్తూ కొత్తపార్టీ ప్రజా ప్రస్థానం అనే పార్టీ నుంచి బరిలోకి దిగుతున్న తోట ముకుంద్ పార్టీ పాంప్లేట్సు పంచుపెడుతున్న కార్యకర్తలు.

## మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాలలతో నివారించదగిన అంధత్వ చైతన్యం కోసం సారధ్యం వహించిన మహేంద్ర సింగ్ ధోనీ




**హైదరాబాద్, (విశాఖ సమాచారమ్):** మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ నేత్ర వైద్యశాలలు దిగ్గజ ఇండియన్ క్రికెటర్, మహేంద్ర సింగ్ ధోనీని తమ గౌరవనీయమైన బ్రాండ్ అంబాసిడర్ గా ఆనందంగా ప్రకటించింది. క్రికెట్ మైదానంలో తన సాటిలేని నాయకత్వానికి 'కెప్టెన్ కూల్' గా ప్రసిద్ధి చెందిన పిలుపుతో సూచించబడే ఎంఎస్ ధోనీ విశ్వసనీయత, నమ్మకం, శ్రేష్ఠతల వంటి గుణాలకు ఉదాహరణగా నిలిచారు. ఇవి మాక్సివిజన్ వారి ప్రధానమైన విలువలు మరియు సిద్ధాంతానికి అనుగుణంగా ఉండి, నివారించదగిన అంధత్వం గురించి చైతన్యం కలిగించి, అవగాహన కలిగించే మిషన్ కు పరిపూర్ణమైన అంబాసిడర్ గా నాయకత్వంవహించడానికి కారణమయ్యాయి.

కంటిచూపు సంరక్షణ గురించి ముందస్తుగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందనడం అతిశయోక్తి కాదు. ముందస్తుగా నివారణ చర్యలు తీసుకోవడం సరిదిద్దే పరిష్కారాలు కంటే ఎక్కువ ప్రభావంగా ఉండటమే కాకుండా సమస్యలు మరియు కంటిచూపు వ్యాధులను ఆరంభ దశలలో నివారించడంలో కూడా సహాయపడతాయి. ఇది ప్రత్యేకించి ప్రధానమైనది ఎందుకంటే వివిధ ఆరోగ్య పరిస్థితుల వ్యవస్థలైన డయాబిటీస్, అధిక రక్తపోటు, థైరాయిడ్ వ్యాధులు మరియు పొగ తాగడం వంటి జీవన శైలి ఎంపికలు తాత్కాలికంగా లేదా శాశ్వతంగా కంటిచూపు కోల్పోవడానికి తోడ్పడతాయి.

పంచాంగం
మంగళవారం 07-11-2023
శోభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
ఆశ్వయుజ మాసం
తిథి : బ. దశమి పూర్తి
నక్షత్రం : మఖ సా. 04.16
వర్జ్యం : రా. 02.43 ల 04.29

## జిల్లా ఎస్పీ "స్పందన" కార్యక్రమానికి 30 ఫిర్యాదులు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా అనకాపల్లి జిల్లా ఎస్పీ కేవీ మురళీకృష్ణ ఆదేశాలు జారీ చేశారు."స్పందన" ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు జిల్లా ఎస్పీ సూచించారుసోమవారం జరిగిన పోలీసు స్పందన కార్యక్రమానికి 30 ఫిర్యాదు లలో ఆస్తి తగాదాలు కుటుంబ కలహాలు తదితర ఫిర్యాదులు అందాయి.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (క్రైమ్స్) పి.సత్యనారాయణ రావు. ఎస్పై బి.లక్ష్మణరావు పాల్గొన్నారు.

# తాళ్లవలస లో ఎన్ టి ఆర్ సేవా సమితి ట్రస్ట్ మరియు మెగా వైద్య శిబిరం



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు భీమిలి నియోజకవర్గ పరిధి భీమిలి రూరల్ మండలం తాళ్లవలస గ్రామంలో ఎన్ టి ఆర్ సేవాసమితి ట్రస్ట్ మరియు ఎం వి వి ఎస్ మూర్తి ట్రస్ట్ తరపున జిమ్ సర్ గీతం వైద్య కళాశాల ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించి అన్ని రకాల వైద్య పరీక్షలు మరియు నిష్ణాతులైన వైద్యులచే పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడానికి నిర్ణయించి మందులు ఉచితంగా పంపిణీ కార్యక్రమం గీతం విద్యాసంస్థల అధినేత విశాఖ పార్లమెంట్ అభ్యర్థి మతుకుమిల్లి శ్రీ భరత్ సౌలభ్యంతో భీమిలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు డి ఎ ఎన్ రాజు అధ్యక్షతన నిర్వహించిన వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితోపాటు భీమిలి నియోజకవర్గం వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు ఎరబాల అనిల్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గుండు చిన్న బాబు , తాళ్లవలస ఎంపీటీసీ కోరాడ రమణ, విశాఖ పార్లమెంట్ నాగ వంశ సాధికార సమితి అధ్యక్షులు సంకృభుక్త ప్రకాష్ , నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దంతులూరి సిద్ధార్థ వర్మ ,ఎక్స్ సర్పంచ్ పరశురాం , నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి కనకల సూరిబాబు,బోని వెంకటరమణ,గొలగాని రాము , కొయ్య రామకృష్ణ , ఎరుసు శంకర్ రెడ్డి , కోరాడ సూరిబాబు , ఎలుసు నాగిరెడ్డి , కోనూరి సత్యనారాయణ , చుక్క లక్ష్మణరావు , చుక్క అప్పల రమణ , తదితర మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

(మొదటి పేజీ తరువాయిలు)

## జనావాసాలు, హైవే, పెట్రోల్ బంక్ పక్కనే బాణాసంచా అక్రమ దందా

మధ్య ప్రమాద కార బాణా సంచా దుకాణం ఏర్పాటు చేసిన , కన్నెత్తి చూసే సాహసం ప్రభుత్వ అధికారులు చేయటం లేదు నగరం లోని అక్రమంగా బాణా సంచా తయారీ యూనిట్ల పై రెవెన్యు, పోలీస్, అగ్ని, తదితరులు పనీ తీరు ప్రజలక్కు, విస్మయాన్నికల్గిస్తోంది. దీపావళి పండుగ సమయం లో దేశం లోను, రాష్ట్రం లోను, బారీ ప్రమాధాలు జరగటం, ప్రాణ నష్టం జరిగిన తరువాత విచారము వ్యక్తం చేసిన, విచారణ కమిటీ వేయటం అధికారం లో వున్నా వారికి సాధారణ అధికార పక్రియ. ప్రస్తుతం,

2. విశాఖ జిల్లా అడ్మినిస్ట్రేషన్ యంత్రాంగం కొంత నిబద్ధత కలిగి వున్నా అధికారులు ఉన్న,కిందికి స్థాయి అధికారులు, భారీ అవినీతి మరకలు, ప్రమాదం జరిగితే, నష్ట పోయేది సామాన్య, ప్రజలు, క్రమశిక్షణ కల్గిన ఉన్నాతాధికారులే.

3. నగరం లో ప్రమాద కార మందుగుండు బాణాసంచా, విక్రయస్తున్న వందల దుకాణాలు

4. చిన్నఉదాహరణ మాత్రమే పరిశీలిద్దాం.

5. విశాఖపట్నం నగరం లో వున్నా పరిశ్రమల లకు దగ్గర లొ ముఖ్యంగా జాతీయ రహదారి పైన, రోజులు కు కొన్నిలక్షల లీటర్ల డీజిల్, పెట్రోలు, విక్రయాలు సాగే పెట్రోల్ పుంపు కు, లారీలుస్టాండ్, పక్కనే, మందు గుండు బాణా సంచా భారీ అమ్మకాలు జరుపుతున్న, కనీసం కన్నెత్తి చూడని కింది స్థాయి ఉద్యోగులు, లారీ బాటరీ రిపేర్ చేసే ఎలక్రికల్ దుకాణాలు కొన్ని రోజులు లీజు గా తీసుకొని వ్యాపారం సాగిస్తున్నారు. ఇక్కడ అనుకోని సమస్య వస్తే విశాఖ మహా నగరంలో అగ్ని గోళాన్ని తలపించే భారీ ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. కనీసం భద్రతా ప్రమాణాలు పాటించని మందుగుండు సామాను విక్రయదారులు అగ్ని కీలలు వస్తే అదుపు చేయడానికి కనీసం ఇసుక బస్తాలు, ఫైర్ సేఫ్టీ సామాగ్రి సైతం లేకపోయినా అగ్నిమాపక పోలీస్ రెవెన్యూ కిందిస్థాయి యంత్రాంగం కనెత్తి చూడకపోవడం ఇరుకైన దుకాణ సముదాయాల్లో భారీ ప్రమాదకరమైన బాణాసంచాను విక్రయిస్తూ కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. దీనిపై అధికారులు దృష్టిసారించాలని వినియోగదారులు ప్రభుత్వాన్ని మనవి చేస్తున్నారు.

**అదుపులో లేని ఎంఆర్పీ ధరలు** : వారు ఇష్టానుసారంగా మందుగుండు సామాగ్రికి ఎలాంటి ధరల పట్టికను ఏర్పాటు చేయకుండా ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారు.

### కార్పొరేట్‌కు ధీటుగా కేజీహెచ్‌లో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

కేజీహెచ్‌లో ఎన్నో రకాల అభివృద్ధి పనులు చేశామని, సేవలను విస్తృతం చేశామని, ఆధునిక వైద్య పరికరాలను, వసతులను సమకూర్చామని తద్వారా కార్పొరేట్కు దీటుగా పేద ప్రజలకు ఇక్కడ వైద్య సేవలు అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున పేర్కొన్నారు. రూ.5.16 కోట్ల సీఎస్ఆర్ నిధులతో హెచ్.పి.సి.ఎల్. సమకూర్చిన ఆధునిక వైద్య పరికరాలను, ఆక్సిజన్ యంత్రాలను, స్ట్రెచర్లను హెచ్.పి.సి.ఎల్. ఈడీ వి. రత్నరాజ్, సీజీఎం కిరణ్ కమార్, కెజిహెచ్ సూపరింటెండెంట్ డా. పి. అశోక్ కుమార్, ఇతర వైద్యాధికారులతో కలిసి స్థానిక కేజీహెచ్ సీఎస్ఆర్ బ్లాక్లో ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. అనంతరం ఒక్కో పరికరం వద్దకు వెళ్లి దాని పనితీరు గురించి, ప్రయోజనాల గురించి నిపుణులు, వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున మాట్లాడారు. భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించేందుకు అనుగుణంగా హెచ్.పి.సి.ఎల్. కంపెనీ ముందుకు వచ్చి సహకారం అందించటం అభినందనీయమన్నారు. నాడు నేడు పథకం, సీఎస్ఆర్ నిధుల సహకారంతో కేజీహెచ్ కు, ఇక్కడ సేవలు పొందే ప్రజలకు మేలు జరిగే విధంగా స్థానిక కంపెనీలతో మాట్లాడి సానుకూల నిర్ణయాలు తీసుకుంటున్నామని, ఇప్పటికే ఎన్నో చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. ఆధునిక వసతులతో కూడిన తొమ్మిది అంబులెన్సులను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. వీటన్నింటి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, ప్రజలు తప్పకుండా సంతోషం వ్యక్తం చేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

**మా భాగస్వామ్యం సంతోషం... కలెక్టర్ కృషి అభినందనీయం**

పేద ప్రజలకు వైద్య పరమైన సేవలందించే కార్యక్రమంలో భాగస్వామ్యం కావటం సంతోషకరమని, ఇలాంటి బృహత్తర కార్యక్రమం కార్యరూపం దాల్చడానికి జిల్లా కలెక్టర్ చూపిన చొరవ, చేసిన కృషి అభినందనీయమని హెచ్.పి.సి.ఎల్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. రత్నరాజ్ పేర్కొన్నారు. సీఎస్ఆర్ కింద విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని దానిలో భాగంగా కె.జి.హెచ్.కు ఆధునిక వైద్య పరికరాలను అందించామని చెప్పారు. ఇదే చొరవతో భవిష్యత్తులో మరిన్ని సేవలు అందిస్తామని పేర్కొన్నారు.

కార్యక్రమంలో సీపీవో శ్రీనివాసరావు, ఏపీఎంఎస్ఐడీసీ ఈఈ నాయుడు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డా.పి. అశోక్ కుమార్, వైద్యాధికారులు, ఇతర వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో 5.6 తీవ్రతతో భారీ భూకంపం

ప్రాంతంలో భూకంపం సంభవించింది. నివేదికల ప్రకారం, 30 సెకన్ల వ్యవధిలో రెండుసార్లు ప్రకంపనలు సంభవించాయి. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ సోమవారం ఇలా చెప్పింది, "5.6 తీవ్రతతో భూకంపం సంభవించింది, 06-11-2023, 16:16:40, లాట్: 28.89 పొడవు: 82.36, నేపాల్ ప్రాంతంలో 10 కి.మీ లోతు. " నేపాల్ ప్రపంచంలో అత్యంత చురుకైన టెక్టోనిక్ జోన్‌లలో ఒకటిగా ఉన్నందున భూకంపాలకు చాలా హాని కలిగిస్తుంది.

భూకంపం కారణంగా ఇప్పటివరకు ఎటువంటి మరణాలు లేదా గాయాలు జరిగినట్లు నివేదికలు లేవు. దేశ రాజధానిలో రెండు రోజుల క్రితం బలమైన భూకంపం వచ్చింది.

### మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సహాయం

కుటుంబాలకు వెంటనే పరిహారం అందించాలని, గాయపడ్డవారికి మెరుగైన చికిత్స అందించాలని సీఎం ఆదేశాలు జారీచేశారు.

విజయవాడ బస్టాండ్‌లో జరిగిన ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడం బాధాకరమని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ అన్నారు. ఈ ఘటనపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్లాట్‌ఫాంపైకి బస్సు దూసుకురావడంతో ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తోందన్నారు. దీనికి ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కాలం చెల్లిన బస్సుల కారణంగానే రాష్ట్రంలో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క కొత్త బస్సు కూడా కొనుగోలు చేయలేదని లోకేశ్ ధ్వజమెత్తారు. నాలుగున్నరేళ్లుగా ఆర్టీసీ గ్యారేజీల్లో నట్లు, బోల్టుల కొనుగోలుకు కూడా ప్రభుత్వం నిధులివ్వడంలేదని విమర్శించారు. రిక్రూట్‌మెంట్ కూడా లేకపోవడంతో ఆర్టీసీ సిబ్బంది తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలు, క్షతగాత్రులకు పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని లోకేశ్ కోరారు.

### పల్లీలు అమ్మినంత ఈజీగా ఫేక్ సర్టిఫికెట్ల దందా

కావాలనుకున్న వారికి పంపిస్తున్నారు. ఇటీవల ఏలూరుకు చెందిన ఓ కళాశాల పేరుతో వారు విక్రయించిన ఫేక్ సర్టిఫికెట్ వెలుగులోకి వచ్చింది. దాంతో ఆ కాలేజీ యాజమాన్యం నిందితులను పట్టుకునేందుకు తమకు సర్టిఫికెట్ కావాలంటూ చింతలపూడికి చెందిన సోంబాబును సంప్రదించారు. అయితే వారికి కావలసిన సర్టిఫికెట్ కోసం వారిని చింతలపూడికి రమ్మని సోంబాబు తెలిపాడు. చింతలపూడి వెళ్లిన కాలేజీ యాజమాన్యం సభ్యులు సోంబాబుతో ఫోన్లో మాట్లాడి అతడు ఎక్కడున్నాడనే వివరాలు తెలుసుకున్నారు.

అనంతరం నకిలీ సర్టిఫికెట్ల వ్యవహారాన్ని మొత్తం చింతలపూడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సోంబాబుని అదుపులోకి తీసుకున్న పోలీసులకు విచారించారు. విచారణలో సోంబాబు దినేష్ పేరు బయట పెట్టడంతో పోలీసులు ఏలూరులో దినేష్ ఇంటిపై తనిఖీలు నిర్వహించి లాప్టాప్, ప్రింటర్, వివిధ కాలేజీల లోగోలుతో ఉన్న నకిలీ సర్టిఫికెట్లు, హెలోగ్రామ్స్ రబ్బర్ స్టాంపులు, రెండు పెన్ డ్రైవ్లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరి సెల్ఫోన్లో డేటా ఆధారంగా నకిలీ సర్టిఫికెట్లు ఎవరెవరికి అమ్మారో వారి వివరాలు తీసుకుని వాటిని స్వాధీనం చేసుకుంటామని, అలాగే నకిలీ సర్టిఫికెట్లు పొందిన వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని పోలీసులు తెలిపారు. ఇద్దరు నిందితులు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటివరకు 50కి పైగా నకిలీ సర్టిఫికెట్ అమ్మినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించారు.

### ఏపీలో వైసీపీ మరో కొత్త కార్యక్రమం

నిర్వహించనుంది

**ఈ కార్యక్రమం లక్ష్యం ఏంటంటే..**

నవంబర్ తొమ్మిదో తేదీ నుంచి వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం ఎలా ఉండాలనే దానిపై గత నెలలో జరిగిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలోనే పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. దీనికి సంబంధించి మరోమారు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం-పార్టీ కలిసి ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లనున్నాయి. ప్రభుత్వం ద్వారా జరుగుతున్న మంచి గురించి అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందన్న సీఎం%% గ్రామాల వారీగా ఎంత నగదు బదిలీ ఇచ్చాం, ఎంతమందికి ఎలా లబ్ధి జరిగింది అన్నదానిపై ప్రతి ఒక్కరికీ వివరాలు అందించాలని సీఎం జగన్ సూచించారు. గ్రామాల వారీగా ఏయే పథకాల ద్వారా లబ్ధిపొందారో చెప్పాలని, ఆ గ్రామంలో ఎంత మంచి జరిగిందో చెప్పాలన్నారు.

ఏ పథకం ఎలా పొందాలో వారికి తెలియాలని సీఎం తెలిపారు. కలెక్టర్లకు దీనికి సంబంధించి పలు ఆదేశాలిచ్చారు. ఒకవేళ ఎవరికైనా ఏమైనా సంక్షేమ పథకాలు అందకపోతే వారికి అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. స్కూళ్లలో నాడు నేడు ద్వారా వచ్చిన మార్పులు చెప్పాలన్నారు. రైతు భరోసా కేంద్రాలతో పాటు, వ్యవసాయరంగంలో వచ్చిన మార్పులు గురించి ప్రజలకు వివరించనున్నారు. పథకాల అమల్లో పారదర్శకతతో ముందుకెళ్తున్న అంశాన్ని ప్రజలకు వివరించాలని సీఎం జగన్ సూచించారు. సోషల్ ఆడిట్ ద్వారా నాణ్యంగా అందుతున్న సేవలు, దిశ యాప్ ద్వారా అందుతున్న సేవలను కూడా ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం వివరించనుంది.

ప్రభుత్వ పరిపాలనలో వచ్చిన విప్లవాత్మక మార్పులు గురించి వారికిచెప్పాలని, ఆర్థిక ప్రగతిలో గతంలో ఎలా ఉండేవాళ్లం? ఇప్పుడు ఎలా ఉన్నాం? అన్న అంశాలను వివరించాలని సీఎం ఆదేశించారు. డీబీటీ, నాన్‌డీబీటీ, గ్రామంలో లబ్ధిదారుల గురించి పూర్తి అవగాహన కల్పించాలన్నారు. డేటాతో పాటు జరిగిన మంచిపై ఆధారాలు చూపిస్తూ కార్యక్రమం ముందుకు తీసుకెళ్లాలని సీఎం జగన్ సూచించారు.

## పోలింగ్‌కు సిద్ధమైన బస్తర్

సిబ్బందిని మావోయిస్టులు పొట్టనపెట్టుకున్నారు.

ఛత్తీస్‌గఢ్ తొలి విడతలో 20 స్థానాల్లో ఎన్నికలు జరుగుతుండగా.. మొత్తం 223 మంది అభ్యర్థులు రంగంలో ఉన్నారు. ఇక బస్తర్‌లోని 12 అసెంబ్లీ సెగ్మెంట్లలో తొమ్మిది స్థానాల్లో ఉదయం 7 నుంచి 3గంటల వరకు పోలింగ్ జరగనుండగా.. మిగతా మూడు స్థానాల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ కొనసాగనుంది.

విశాఖ సమాచారమ్
మంగళవారం 07-11-2023

# ఆపద మొక్కులవాడా...!

మనం అనుకున్న పనులు అన్నీ కూడా సవ్యంగా జరిగి పోవాలని ఆ భగవంతుని మనం ఎన్నెన్నో మొక్కులు మొక్కు కుంటూ ఉంటాము. అలా మనం మొక్కుకునే మొక్కులు ఎలా ఉంటాయో, ఆ మొక్కులను మనం చెల్లించే విధానాల గురించి ఇప్పుడు మనం తెలుసు కుందామా

అసలు ఈ మొక్కు అన్నమాట ఎక్కడ, ఎందుకు ఎప్పుడు ప్రారంభం అయిందో అన్న విషయాన్ని పరిశీలిస్తే 'తరిగొండ వెంగమాంబ' గారు 'వేంకటాచల మహాత్మ్యము' అని ఒక గ్రంథాన్ని రచించారు. ఆ తల్లి ఆ గ్రంథ రచనను వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహం తోనే వ్రాశారు.

వేంకటేశ్వర స్వామివారు ఈ భూమండలం మీద అవతారాన్ని స్వీకరించిన తర్వాత ఒకసారి లక్ష్మీదేవి స్వామిని అడిగింది."ఎందుకు మీరు ఈ భూమండలం మీద ఇన్ని అష్టకష్టాలు పడుతూ ఉండడం? అలాగే మీరు కుబేరుని దగ్గర తీసుకున్న అప్పు తీర్చడం మీకు ఒక పెద్ద విషయం కాదు.

నేను ఆదిలక్ష్మిని, నేను తలచుకుంటే కుబేరుని అప్పు తీర్చడం ఏమంత గొప్ప విషయం కాదు. కాబట్టి కుబేరుని అప్పు తీర్చేద్దాం. మళ్ళీ మనం శ్రీవైకుంఠానికి చేరుకుందాం!" అన్నది.

అందుకు స్వామి ఒక చిరునవ్వు నవ్వి "ఇక్కడ నేను అప్పు తీర్చి వైకుంఠము చేరుకోవడం ఏమంత పెద్ద విషయం కాదు! కానీ ఇది కలియుగం. ఈ కలియుగంలో మానవులు ఒక విచిత్రమైన లక్షణం కలిగి ఉంటారు.

'తాము చేసేది పాపం అని తెలుసు.

ఆ పాపం చేయడం వల్ల దాని ఫలితంగా దుఃఖం వస్తుంది అని తెలుసు. తెలిసి కూడా దుఃఖ కారకమైన పాపాన్ని చేయకుండా నిగ్రహ శక్తితో ఉండలేరు మనుష్యులు. దానికి కారణం ఆ కలిపురుషుడే.

దుఃఖమునకు పాపం కారణం అని తెలిసి కూడా పాపం చేయిస్తూ ఉంటే ఆ పాపం వలన దుఃఖం పొందుతున్నప్పుడు ఈ జనులు తమని ఆదుకోవడం కోసం వాళ్ళు నన్ను పిలుస్తారు. వాళ్ళు పాపం చేసేటప్పుడు ఫరవాలేదులే ఏదో అవసరానికి ఒక తప్పేకదా అని చేసేస్తారు.

అప్పుడు నేను అక్కరలేదు- వారికి! కానీ తాము చేసిన ఆ పాపము యొక్క ఫలితం వారిని కష్టాల పాలు చేసినప్పుడు, నష్టాలు వచ్చి నప్పుడు వాడు 'గోవిందా' నాకు నీవే దిక్కు స్వామి అంటాడు. 'ఏడుకొండల వాడా వేంకటరమణా గోవిందా గోవిందా!' అని చేతులెత్తి మొక్కుతూ ఉంటాడు. 'ఆపద మ్రొక్కుల వాడా, అనాధ రక్షకా నన్ను కాపాడు తండ్రీ!' అని పిలుస్తాడు.

ఇక్కడ ఆపద అన్న మాటకి అర్థం ఏమిటంటే.. మన ప్రయత్నం చేత పైకి రావడం సాధ్యం కానప్పుడు మనిషికి కలిగే ఇక్కట్లనే ఆపదలు అంటారు. ఆ కష్టంలోంచి మన ప్రయత్నంతో మనం పైకి రాలేము. అలా ఇరుక్కు పోయినప్పుడు ఆపద మ్రొక్కుల వాడా అని పిలుస్తాం. ఈ ఆపద నుంచి నన్ను రక్షించు స్వామి అని మొక్కులు మొక్కు కుంటారు.

ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా మొక్కులు మొక్కు కుంటారు. ఒకరు తల నీలాలు ఇస్తాను అంటాడు. ఒకడు కొండకు నడిచి వస్తాను అంటాడు. ఒకడు స్వామీ నీ హుండీలో డబ్బులు వేస్తాను అంటాడు. అలా మొక్కుకొనే వీటినే మొక్కులు అంటారు. కానీ ఇవన్నీ వేంకటేశ్వర స్వామి దృష్టిలో మొక్కులనేవి వ్యాపారం కానే కాదు.

తను చేసిన పాపం వలననే దుఃఖం కలుగుతోంది అని మానవులు తెలుసు కోవాలి. అలా తెలుసుకొని మానవులు పరమేశ్వరుణ్ణి పిలిస్తే నేను ఆదుకోక పోతే ఎవరు ఆదుకుంటారు అని ఆ వేంకటాచలం పై వెలసి ఉన్నాడు ఆ భగవంతుడు ఈ కలియుగంలో!

ఎవడు ఎక్కడ ఉండైనా లోలోపల మనసులో నైనా తలుచుకొంటూ నన్ను పిలిచినా నాకు వినపడు తుంది. నేను ఆ పిలుపు విని వాడిని ఆపదలోంచి ఉద్ధరిస్తాను. అలా ఆపద తీరిన వాడు అందుకు బదులుగా వాడు నా దగ్గరికొచ్చి మొక్కు తీరుస్తాడు.

మనిషి పాపాల వలన దుఃఖాలు కలిగి నప్పుడు ఆ దుఃఖముల నుంచి బయట పడడానికి 'ఆపద మొక్కుల వాడా!' అని పిలిచి మొక్కులు మొక్కి ఆ మొక్కు తీసుకువచ్చి నా హుండీలో వేస్తాడు. అలా వేసిన డబ్బు జనుల ఉద్ధరణ కొరకు, వారి అవసరాలను తీర్చడానికి అధికారులతో పంపిస్తాను.

ఇలా వచ్చిన ఆ డబ్బులతో నా పేరుమీద ఎన్నెన్నో మంచి కార్యక్రమాలు జరుగుతాయి. నిత్యాన్నదానం, ఆరోగ్యం కొరకు వైద్యశాలలు, పశుపక్ష్యాదుల కోసం, బాటసారుల కోసం బాసటగా నిలవడం కోసం చెట్లు నాటుతారు.

ఎన్నో ప్రయోజనాల కోసం వినియోగించ బడుతుంది ఆ డబ్బు.

అలా భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి హుండీలో వేసిన డబ్బును మంచి కార్యక్రమాల కోసం వాడడం వల్ల మొక్కు తీర్చిన వాడి మొక్కు సఫలం అవుతుంది అన్న మాట.

అంటే పాపం వలన దుఃఖం వచ్చింది అని ఒకసారి తెలుసుకున్న తర్వాత ఇక వాడు పాపం జోలికి వెళ్ళకుండా ఉండడం నాకు ఇష్టం. అది వేంకటేశ్వరుడి యొక్క అభిప్రాయం.

మొక్కు అంటే ఆపత్కాలం నందు నువ్వు ఒక సంకల్పం చేసుకున్నావు. 'ఈశ్వరా! నన్ను ఈ ఆపదనుంచి బయట పడెయ్యి. నేను ఒక రూపాయి హుండీలో వేస్తాను!' అన్నావు. ఆపద నుంచి గట్టున పడిపోయావు. ఒకసారి ఆపద వచ్చి తీరిన తర్వాత బుద్ధిని దిద్దుకోవాలి. నేను హుండీలో రూపాయి వేస్తాను అనుకున్నప్పుడు పక్కింటి వాళ్ళు వెళ్తుంటే వాళ్ళకి రూపాయి ఇచ్చి పంపించడం తగదు.

నేను హుండీలో వేస్తాను అన్న మాటకి అర్థం నీవే తిరుపతికి వచ్చి వేంకటాచలం వెళ్ళి స్వామిని దర్శించి 'స్వామీ! నా మొక్కు ప్రకారం నేను అనుకున్నది జరిగింది.

నన్ను జీవితాంతం ఇలాగే ఆశీర్వదించు తండ్రి!' అని ప్రార్థన చేసి ఆ రూపాయిని పట్టుకెళ్ళి హుండీలో నువ్వే వేయాలి. అప్పుడే నీ మొక్కు పూర్తి అవుతుంది. కనుక మనమే క్షేత్రమునకు వెళ్ళి ఎవరి మొక్కును వారే తీర్చుకోవాలి.

మొక్కే వాడు ఏ భాష వాడైనా, ఏ మతం వారైనా, ఏ కులం వాడైనా స్వామి వారికి తేడా ఉండదు. మొక్కుకున్న వ్యక్తి ప్రధానంగా ఇక పాపం వైపు దృష్టి పోకుండా చూసుకోవాలి. ఎవరైనా మనకు మేలు చేస్తే మనం వారి వద్దకు వెళ్లి కృతజ్ఞత చెప్తాం కదా! అలాగే మనం ఆపద నుంచి విముక్తిని పొందిన తర్వాత ఆ భగవంతునికి కృతజ్ఞతా సమర్పణం చేసి రావడం, మొక్కు తీర్చి రావడం ఎంతో ముఖ్యమైన అంశం.

మొక్కు తీర్చుటంలో ఇంటిల్లిపాదీ వచ్చి కృతజ్ఞత చెప్పక పోతే కృతఘ్నులం అయిపోతాం అని తెలుసుకొని అందరూ వెళ్ళడం వల్ల అందరి సంస్కారం బల పడుతుంది. అందరికీ శుభం చేకూరుతుంది.

అనుకున్నది జరిగినప్పుడు మొక్కు తీర్చుకోవడానికి వెళ్లే సమయంలో నీ పని జరగడానికి సహకరించిన వారిని కూడా విశాల హృదయంతో భగవంతుని దర్శనానికి తీసుకుని వెళ్ళవచ్చు. అలా వీలు కాకుంటే నువ్వు ఒక్కడివైనా వెళ్ళి మొక్కు చెల్లించి దర్శనం చేసుకుని రావాలి.

మొక్కును సరైన సమయంలో తీర్చుకున్నప్పుడే నీకు భగవంతుడి పైనున్న భక్తి, కృతజ్ఞతలకు అర్థం ఉంటుంది.

ఈస్ట్ కోస్ట్ రైల్వే
టెండరు ప్రకటన నెం. EL-WAT-24-2023 తేది 261023
పని పేరు & ప్రదేశం: వాల్తేరు డివిజన్‌లో KK లైను సెక్షన్ నందు కొత్తవలస నుండి కిరండుల్ వరకు టన్నెల్స్ (సొరంగాలు) మెరుగుపరచుట మరియు ఇల్యూమినేషన్.
టెండరు విలువ: ₹ 70,79,530.30, బయానా: ₹ 1,41,600/-, పని పూర్తి చేయు కాలం: 6 నెలలు.
టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 17.11.2023న 1500 గంటలు.
పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (TRD), వాల్తేరు
PR-740/O/23-24



# శిల్పి పరమేశును సత్కరించిన 39 వ వార్డు కార్పొరేటర్ సాదిక్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లిపట్టణానికి చెందిన ప్రముఖ శిల్పి స్వర్ణ కంకణ గ్రహీత, విల్లూరి పరమేశ్వర రావు ను ఆదివారము రాత్రి విశాఖపట్నం పాత పోస్ట్ ఆఫీస్ కోటవీధిలో విజయ దుర్గ నవరాత్రులు ఉత్సవాలు 25వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. 25 అడుగుల అమ్మవారి ప్రభ ను ఆదివారం ఊరేగింపు చేసిన సందర్భంగా ప్రభలు తయారు చేసిన స్వీటీ పరమేశును 39 వ వార్డు కార్పొరేటర్ మొహమ్మద్ షాదీక్ ఘనంగా సత్కరించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కదిరి అప్పారావు, పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్రెడిట్ సొసైటీ ఇన్సురెన్స్ పధకం ఉద్యోగుల కుటుంబాలకు ఒక భరోసా



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి నాన్ పి.హెచ్.ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటీవ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ లోని సభ్యులకు సొసైటీ ద్వారా ఇన్సూరెన్స్ పథకం ద్వారా ఉద్యోగుల కుటుంబాలకు ఎంతో లబ్ధి చేకురుతుందని, ఒక విధంగా ఉద్యోగుల కుటుంబాలకు ఒక మంచి భరోసా వంటిదని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు.

సోమవారం ఆమె, జివిఎంసి నాన్ పి.హెచ్. ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటీవ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు వి.వి.వామనరావు అందించిన సొసైటీ ఇన్సూరెన్స్ సొమ్మును, ఇటీవల మరణించిన జివిఎంసి ఉద్యోగి ధనాల కనకరాజు కుటుంబానికి నగర మేయర్ అందించారు.

ఈ సందర్భంలో నగర మేయర్ మాట్లాడుతూ జివిఎంసి కో ఆపరేటీవ్ క్రెడిట్ సొసైటీ ఇన్సూరెన్స్ ద్వారా సొసైటీ సభ్యుడు అయిన జివిఎంసి ఉద్యోగి ధనాల కనకరాజు విధి నిర్వహణలో మరణించినందున, అతను ఇకపై సొసైటీకి చెల్లించవలసిన మొత్తం సొమ్మును రద్దు చేస్తూ, అతనికి చెందవలసిన ఇన్సూరెన్స్ పైకం రూ.1,58,664/- లను అతని భార్య ధనాల సుగుణకు అందించడం జరిగిందని ఆమె తెలిపారు. చిరుద్యోగులు ప్రతి ఒక్కరు సొసైటీ లో సభ్యతం చేసుకోవడం ద్వారా తమ అవసరాలకు సొసైటీ ద్వారా పైకం పొందడమే కాకుండా ఇన్సూరెన్స్ ద్వారా కూడా భీమ లబ్ధిని పొందే అవకాశాన్ని ఈ నాన్ పి.హెచ్. ఎంప్లాయిస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటీవ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ కల్పించడం ఒక మంచి పరిణామం అని సొసైటీ అధ్యక్షులు వామనరావును మేయర్ అభినం దించారు.

అనంతరం సొసైటీ అధ్యక్షులు వామనరావు మాట్లాడుతూ సొసైటీ ఇన్సూరెన్స్ పథకం ప్రవేశ పెట్టినందున చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులపై ఋణ భారం పడకుండా ఉండేందుకు ఇన్సూరెన్స్ ఎంతో ఉపయోగపడుతుందని, సొసైటీ ఇన్సూరెన్స్ పథకం పెట్టడం ఇదే ప్రప్రథమమని, అందువలన ఈ పైకాన్ని మొట్టమొదటి చెక్కు రూపంలో నగర మేయర్ చేతులు మీదగా అందించడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమములో సొసైటీ ఉపాధ్యక్షులు బుద్ధ కాళిదాస్, కార్యదర్శి కారి యల్లయ్య, కోశాధికారి బుద్దల తాతారావు, డైరెక్టర్ బి.పాండురంగ, ప్రధాన కార్యదర్శి గుమ్మడి నరసింగరావు, కోశాధికారులు డొక్కర పాలిపిల్లి, యల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# నాసిక్‌లోని త్రయంబకేశ్వర్ మరియు సప్తశృంగి గడ్‌లో ఇండో అథ్లెటిక్ సొసైటీచే 200 కి.మీ సైకిల్ డ్రైవ్



ప్రతి సంవత్సరం దీపావళి పండుగ సందర్భంగా ఇండో అథ్లెటిక్ సొసైటీ ఈ సంవత్సరం నవంబర్ 3వ తేదీ మరియు నవంబర్ 4వ తేదీ శనివారం నాసిక్‌లోని త్రయంబకేశ్వర్ మరియు సప్తశృంగి గాడ్‌లో వివిధ ప్రదేశాలలో సైకిల్ రైడ్‌ను నిర్వహిస్తుంది. , పూణె నుండి పన్నెండు మంది ఇక్కడ నిగ్డి నుండి సుమారు రెండు వందల కిలోమీటర్ల దూరం ప్రయాణించి విజయవంతంగా ఈ వ్రతం పూర్తి చేసారు.ఈ సారి IS యొక్క అజిత్ పాటిల్, గిరిరాజ్ ఉమ్రికర్, అజిత్ గోర్, దర్శన్ లుంకడ్ జెండాను చూపించి ప్రారంభించారు.ఆ సమయంలో అందరూ ఘనంగా స్వాగతం పలికారు. త్రంబకేశ్వర ఆలయ ట్రస్ట్. ఇండో అథ్లెటిక్స్ సొసైటీ సభ్యులు సామాజిక అవగాహన మరియు పర్యావరణ అవగాహనపై వివిధ సంస్థలను సందర్శించడానికి ఏడాది పొడవునా భారతదేశం అంతటా సైకిల్ పర్యటనలు చేస్తారు. ఇండో అథ్లెటిక్ వ్యవస్థాపక సభ్యుడు గజానన్ ఖైరే మాట్లాడుతూ సైకిల్ రైడ్‌లో గణేష్ భుజ్‌బల్, సంతోష్ నఖాటే, బాలాసాహెబ్ తాంబే, అమిత్ నఖాటే, నందకుమార్ నఖాటే, ప్రదీప్ టేక్, దీపక్ బుర్కుల్, శ్రేయాస్ పాటిల్, సందీప్ గైక్వాడ్, వైభవ్ తాంబే, శ్రీకాంత్ కేట్ పాల్గొన్నారు... మొత్తం ప్రయాణాన్ని రహత్నీకి చెందిన వ్యవస్థాపకుడు మరియు గగన్‌గిరి మహారాజ్ భక్తుడు శ్రీ సంతోష్ దాదా నఖతే మరియు కంప్యూటర్ ఇంజనీర్ అయిన శ్రీ దీపక్ బురుకుల్ విజయవంతంగా ప్లాన్ చేశారు.

# బీజేపీ ట్రాప్ లో పవన్, గేమ్ షురూ



తెలంగాణలో ఎన్నికల రాజకీయం ఏపీలో ప్రభావం చూపిస్తోంది. ఏపీలో ప్రధాన పార్టీలు వైసీపీ, టీడీపీ తెలంగాణ ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. జనసేన మాత్రం ఎన్డీఏ భాగస్వామిగా ఉంటూ తెలంగాణలో బీజేపీ తో కలిసి పోటీ చేస్తోంది. అదే సమయంలో ఏపీలో టీడీపీతో పొత్తు ప్రకటించింది. ఏపీలో అంతిమ లక్ష్యం కోసమే పవన్ ఈ వ్యూహం అమలు చేస్తున్నారనేది జనసేన నేతల వాదన. కానీ, బీజేపీ ఇంతకు మించిన ఆట మొదలు పెట్టింది. ఏం జరుగుతోంది.

**మారుతున్న లెక్కలు:** 2014లో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి ఏపీలో పని చేసాయి. టీడీపీ - బీజేపీ అధికారంలో భాగస్వాములయ్యారు. ఆ తరువాత మూడు పార్టీలు విడిపోయాయి. 2019 ఎన్నికల తరువాత బీజేపీ - జనసేన కలిసాయి. కొద్ది నెలల క్రితం ఎన్డీఏలోకి పవన్ ను ఆహ్వానించారు. ఏపీలో పవన్ తిరిగి 2014 తరహా పొత్తులు అవసరమని చెబుతూ వచ్చారు.

బీజేపీతో మిత్రపక్షంగా ఉన్న పవన్ కల్యాణ్..ఆ పార్టీతో అడ్జస్ట్ అవుతూ వచ్చారు. ఏదో ఒక రోజు టీడీపీ - బీజేపీ కలిస్తే..తమ మూడు పార్టీలు కలిసి జగన్ ను ఓడించాలనేది పవన్ లక్ష్యం. కానీ, ఇప్పటికీ ఆ రెండు పార్టీల మధ్య గ్యాప్ భర్తీ కాలేదు. చంద్రబాబు అరెస్ట్ తరువాత బీజేపీతో చర్చించుండానే పవన్ ఏకపక్షంగా టీడీపీతో పొత్తు ప్రకటించారు. దీనికి గల కారణాలను తాను బీజేపీ ముఖ్య నేతలకు వివరిస్తానని చెప్పుకొచ్చారు.ఇటు బీజేపీ..అటు టీడీపీ: కానీ, ఈ విషయం పైన బీజేపీ అడగలేదు...పవన్ చర్చించలేదు. తెలంగాణ ఎన్నికల్లోనే ఈ పొత్తు బీజేపీకి అవసరమవుతుందని అందరూ అంచనా వేసారు. కానీ, బీజేపీ వ్యూహాత్మకంగా టీడీపీని వద్దని జనసేనతో కలిసి సీట్లు పంచుకోవాలని నిర్ణయించింది. దీని ద్వారా పవన్ తో మాత్రమే తమకు పొత్తు ఉంటుందని స్పష్టం చేసింది. చంద్రబాబుతో కలిస్తే తెలంగాణలో బీఆర్ఎస్ కు టార్గెట్ అవుతామని ఆ పార్టీ నేతలు చెబుతూ వచ్చారు.

కానీ, వైఎస్సార్సీపీ ఇప్పటికే కాంగ్రెస్ కు మద్దతు ఇస్తోంది. ఇటు పవన్ సైతం టీడీపీ కంటే తెలంగాణలో ప్రభావం చూపించే స్థాయిలో లేరనేది వాస్తవం. అక్కడ కూడా పవన్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఓట్లుగా మారే అవకాశం ఉంది. ఇవన్నీ తెలిసినా..బీజేపీ తమతో పవన్ కొనసాగటం..మరో పార్టీకి దగ్గర కాకుండా డిసైడ్ చేసిన వ్యూహంలో భాగమనేనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# బంగారు నంది అందుకున్న వర్ధమాన కవి ప్రవీణ్



**తాళ్లపూడి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని తాళ్లపూడి కి చెందిన కవి, ఉపాధ్యాయుడు కాసాని ప్రవీణ్ కుమార్ బంగారు నంది అవార్డు అందుకున్నారు. వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు శ్రీనివాస రాజు చేతుల మీదుగా ప్రవీణ్ అవార్డ్ అందుకున్నారు. సాహిత్యం మరియు సేవా రంగాలలో చేస్తున్న కృషిని గుర్తిస్తూ ఈ అవార్డ్ ను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రవీణ్ బంగారు నంది అవార్డు అందుకోవడం సంతోషమని భవిష్యత్ లో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షిస్తూ శ్రీ విజేత హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు డా జె వి ప్రమోద్ కుమార్, ప్రవీణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలియచేశారు.

# దుర్యోధన ఏకపాత్ర అభినయంలో ప్రేక్షక ప్రశంసలు పొందిన సోహానినాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఆగాగు ఆచార్య దేవా ఏమంటివి ఏమంటివి అంటూ 8 ఏళ్ల చిన్నారి, బాలనటి సోహానీ నాథ్ దానవీరశూరకర్ణ చిత్రంలో నటరత్న ఎన్టీ రామారావు దుర్యోధన పాత్రలో చెప్పిన డైలాగులను 15 నిమిషాలు పాటు హావభావాలతో అనర్గలంగా చెప్పి లాఫింగ్ క్లబ్ ప్రేక్షకుల మనసు దోచుకుంది. అలాగే 40 ఏళ్ల క్రితం షోలే చిత్రంలో బందిపోటు దొంగ పాత్రలో అంజాద్ ఖాన్ చెప్పిన హిందీ డైలాగులను సైతం చెప్పి ప్రేక్షకులను మెప్పించింది. ఆదివారం రాత్రి స్థానిక గవరపాలెం దెబ్బ వీధి శ్రీ సీతారామ దేవస్థానం దొడ్డి నూకయ్య కళ్యాణ వేదికపై లాఫింగ్ క్లబ్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ముందుగా ప్రముఖ జుగుల్బాది కళాకారుడు ఈ విజయబాబు హాస్యోక్తులతో ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించారు. అనంతరం దుర్యోధన ఏకపాత్రాభినయంలో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఇప్పటికే టీవీ సీరియల్స్ సినిమాలలో నటించి ఆమె ప్రేక్షకులలో మంచి అభిమానాన్ని సంపాదించుకుంది. చిన్నారి సోహానినాథుని కార్యక్రమం ముఖ్య ప్రోత్సాహకుడు కాండ్రేగుల శ్రీరామ్ సత్కరించి జ్ఞాపిక అందజేశారు. విశాఖకు చెందిన జాస్మిన్ ఆర్ట్ కల్చరల్ వారు ప్రదర్శించిన వాయిదాల పెళ్లి హాస్య నాటిక ప్రేక్షకులను అలరించింది. లాఫింగ్ క్లబ్ వ్యవస్థాపకుడు వినకోట బుచ్చిరాజు, లాఫింగ్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు దాడి వాసు బొడ్డేడ మురళి ఆధ్వర్యంలో జరిగిన కార్య క్రమం లో స్టేజ్ అలంకరణ ప్రోత్సాహకు లు దివ్యాలంకర ఈవెంట్స్ అధినేత ఆళ్ల సంతోష్ కుమార్ ను, కార్యక్రమ ప్రోత్సాహకులు కాండ్రేగుల శ్రీరామ్ లను లాఫింగ్ క్లబ్ సభ్యులందరూ ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమం లో క్లబ్బు మాజీ అధ్యక్షులు మళ్ళ సురేంద్ర ,బి ఎస్ ఎం కె.జోగి నాయుడు, బుద్ధ సత్యనారాయణ, బద్రీనాథ్, బుద్ధ శ్రీనివాసరావు, దొడ్డి నూకయ్య కళ్యాణ వేదిక నిర్మాత దొడ్డి వెంకట సత్యనారాయణ (బాబు), జర్నలిస్టు మద్దాల కృష్ణారావు, ఉద్దగిరి శ్రీనివాస రావు దాడి స్వామి నాయుడు, బొడ్డేడ రాజేష్, బుద్ధ ప్రవీణ్ బుద్ధ శ్రీనివాసరావు దవన్ పాల్గొన్నారు.

# 22వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష పై ప్రజలకు అవగాహన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈరోజు విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22వ వార్డులో 1086148 సచివాలయం, న్యూ రేసువానిపాలెం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పీతల గోవింద్ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్, వచ్చి ప్రజలకు అనారోగ్య సమస్యతో ఎవరైనా మన ఇంట్లో బాధపడుతూ ఉంటే ఉచితంగా ఎంతటి వైద్య పరీక్షలు అయినా తక్షణమే నిర్వహించి అవసరమైన మందుల అందించి ఆరోగ్యం కుదుటపడేవరకు తోడుగా నిలుస్తున్నారు అని ప్రజలకు అవగాహన కల్పించారు కార్యక్రమంలో 22 వ వార్డు మహిళా అధ్యక్షురాలు శశికళ గార, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# విశాఖ-తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో బాణసంచా కలకలం

**కాకినాడ:** విశాఖ-తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో బాణసంచా కలకలం సృష్టించింది. తుని స్టేషన్‌లో రైలు ఆగిన సమయంలో ఎస్3 బోగీలో బాణసంచా పేలి పొగలు, శబ్దం వచ్చాయి. పేలుళ్లతో ప్రయాణికులు ఆందోళన చెందారు. బాణసంచాను ప్రయాణికులు కాళ్లతో బయటకు తీసేశారు. చైన్ లాగి రైలును నిలిపివేశారు. రైల్వే అధికారులు, ఆర్పీఎఫ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. రైలు బయలుదేరిన తర్వాత మరోసారి రైలు నిలిపివేసి తనిఖీలు చేశారు. ఎటువంటి ప్రమాదం లేకపోవడంతో తుని నుంచి రైలు గమ్యస్థానానికి బయలుదేరింది

# రోడ్డు ప్రమాదాలలో 9 మంది మృతి



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** నగరంలోని పండింట్ నెహ్రూ బస్టాండ్‌లో 12వ నెంబర్ ఫ్లాట్ ఫాంపైకి బస్సు దూసుకువెళ్లిన ఘటనపై ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు స్పందించారు. విషయం తెలిసిన వెంటనే బస్టాండ్‌కు చేరుకున్న ఆయన.. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదంలో ముగ్గురు చనిపోవడం బాధాకరమని ద్వారకా తిరుమల రావు ఆవేదన వ్యక్తం చేశారు.

నగరంలోని పండిట్ నెహ్రూ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు బీభత్సం సృష్టించింది. 12వ ప్లాట్‌ఫాంపై నిరీక్షిస్తున్న ప్రయాణికులపైకి బస్సు వేగంగా దూసుకెళ్లింది. ఈ ఘటనలో బస్సు చక్రాల కింద పడి కండక్టర్, మహిళ మృతిచెందగా.. ఓ బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన బాలుడి పరిస్థితి విషమంగా ఉండటంతో విజయవాడలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. బస్సు డ్రైవర్ రివర్స్ గేర్‌కు బదులు ఫస్ట్ గేర్ వేయడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంతో 11, 12 ప్లాట్‌ఫాంల వద్ద దిమ్మెలు విరిగి ఫెన్సింగ్, కుర్చీలు ధ్వంసమయ్యాయి. విజయవాడలోని ఆటోనగర్ డిపోకు చెందిన బస్సు.. గుంటూరు వెళ్లాల్సి ఉండగా ఈ ఘటన జరిగింది. మృతిచెందిన కండక్టర్‌ను గుంటూరు-2 డిపోకు చెందిన వీరయ్యగా గుర్తించారు.

ఘటనాస్థలాన్ని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడారు. బస్సు ప్రమాదం దురదృష్టకరమన్నారు. ఈ ఘటనపై 24 గంటల్లో పూర్తిస్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. మృతుల కుటుంబాలకు రూ.5లక్షల పరిహారం అందజేస్తామన్నారు.

**ఆర్టీసీ బస్సు ఢీకొని భార్యాభర్తలు మృతి :** బుక్కపట్నం మండలం పాముదుర్తి గ్రామంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దంపతులను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది.

**అనంతపురం :** బుక్కపట్నం మండలం పాముదుర్తి గ్రామంలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దంపతులను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఆర్టీసీ బస్సు కిందపడి అక్కడికక్కడే భార్యాభర్తలైన రామాంజనేయులు (35) అనిత (27) అక్కడికక్కడే మృతి చెందారు. ఆర్టీసీ బస్సుని అక్కడే వదిలేసి డ్రైవర్ పరారయ్యాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కృష్ణా జిల్లా కోడూరు మండలం విశ్వనాథపల్లి సమీపంలో సోమవారం ఉదయంఓ స్కూల్ బస్సు అదుపుతప్పి కాల్వలోకి దూసుకువెళ్లింది. అయితే బస్సులో ప్రయాణిస్తున్న అయిదుగురు విద్యార్థులు క్షేమంగా బయటపడ్డారు. పంట కాల్వలో నీరు తక్కువగా ఉండటంతో ముప్పు తప్పింది. ప్రమాదానికి గురైన బస్సు అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కుమారుడు వికాస్ యాజమాన్యంలో నడుస్తున్న విధ్యావికాస్ పాఠశాల బస్సుగా తెలుస్తోంది. ఘోరంగా ఉన్న రహదారి కారణంగానే ప్రమాదం జరిగిందని ప్రజలు అంటున్నారు. విషయం తెలిసిన వెంటనే విద్యార్థుల తల్లిదండ్రులు అక్కడకు చేరుకుని తమ తమ చిన్నారులు క్షేమంగా బయటపడటంతో అక్కడి నుంచి తీసుకెళ్లిపోయారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**వంతెన పైనుంచి రైల్వే ట్రాక్‌పై పడిన బస్సు.. నలుగురి మృతి**

జైపుర్: రాజస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. దౌస జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సర్కిల్ సమీపంలో ఓ బస్సు అదుపుతప్పి వంతెన పైనుంచి రైల్వే ట్రాక్‌పై పడింది. ఈ ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందగా, పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.ప్రమాద సమయంలో బస్సులో దాదాపు 30 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. వీరిలో తీవ్రంగా గాయపడిన 28 మందిని ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ నలుగురు మృతి చెందినట్లు వెల్లడించారు. మిగిలిన క్షతగాత్రులకు చికిత్స కొనసాగుతున్నట్లు వివరించారు. ఘటనపై విచారణకు ఆదేశించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాజ్‌కుమార్ కస్వా పేర్కొన్నారు.

## తూర్పు నియోజకవర్గంలో ప్రజా సంకల్ప యాత్రకు ఆరేళ్లు పూర్తయిన నేపథ్యంలో సంబరాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు నిర్వహించిన ప్రజాసంకల్ప యాత్ర నేటికీ ఆరేళ్లు పూర్తయిన నేపథ్యంలో లాసన్స్ బే కాలనీ, విశాఖ తూర్పు నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఘనంగా సంబరాలు పార్టీ శ్రేణులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విశాఖ పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎం.వి.వి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గాను .కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఎంవివి మాట్లాడుతూ పేదల కష్టాలు తెలుసుకునేందుకు వేసిన తొలి అడుగుకు ఆరేళ్లు పూర్తయ్యాయి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత గౌరవనీయులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు ప్రతిపక్ష నేత హోదాలో ప్రజా సంకల్ప యాత్ర (పాదయాత్ర)కు శ్రీకారం చుట్టి నేటి (సోమవారం)తో ఆరు వసంతాలయ్యాయి. 2017 నవంబరు 6వ తేదీన వైఎస్ఆర్ జిల్లా ఇడుపులపాయ నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2017 నవంబరు 14 నుంచి 2018 డిసెంబర్ 3వ తేదీ వరకు 18 రోజుల పాటు ప్రజా సంకల్ప యాత్ర సాగింది. ఏడు నియోజకవర్గాలు, 14 మండలాలు, 66 గ్రామాలమీదుగా 263 కిలోమీటర్ల మేర వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర చేశారన్నారు. ఉమ్మడి జిల్లాలో లక్షలాది మంది జననేతతో కలసి అడుగులు వేశారు. పాదయాత్ర ద్వారా తెలుసుకున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను, అనుభవాలను మేనిఫెస్టోగా రూపొందించి 2019 ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి అధికారంలోకి వచ్చారు. రెండేళ్లలో 90శాతం, నాలుగున్నరేళ్లలో 99 శాతం హామీలు అమలు లిచేసి గౌరవనీయులు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారు. అధికారంలోకి వచ్చిన తొలి రోజు నుంచి సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికే అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ వివిధ వార్డుల కార్పొరేటర్లు వివిధ వార్డుల పార్టీ అధ్యక్షులు, పార్టీ సంఘాల అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు, పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

# లేడీ ఆఫీసర్ దారుణ హత్య, మాజీ డ్రైవర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు



బెంగళూరు: మహిళా ప్రభుత్వ అధికారిని హత్య చేసి ఆమె మృతదేహాన్ని ఆదివారం (నవంబర్ 5) ఆమె ఇంట్లో గొంతు కోసి కనిపించిన కేసులో పోలీసులు పురోగతి సాధించారు. మహిళా అధికారిని తన ఇంట్లోనే నిందితులు హత్య చేసి దారుణంగా హత్య చేయడం బెంగళూరులో సంచలనం సృష్టించింది మరియు మహిళల భద్రతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తింది. బాధితురాలిని 37 ఏళ్ల కర్ణాటక ప్రభుత్వ అధికారి ప్రతిమగా గుర్తించారు.

కర్నాటక ప్రభుత్వ మైన్స్ అండ్ జియాలజీ డిపార్ట్‌మెంట్‌లో డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేసిన ప్రతిమ ఆ అధికారి పనిచేసిన డిపార్ట్‌మెంట్ మాజీ డ్రైవర్ కిరణ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ అధికారి తెలిపిన వివరాల ప్రకారం, డ్రైవర్‌ను ఇటీవల డిపార్ట్‌మెంట్ తొలగించింది. నిందితుడు హత్య చేసినట్లు అంగీకరించాడని, కోపం మరియు నిరాశతో ఆమెను చంపాలని నిర్ణయించుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి.డ్రైవర్ కనిపించకుండా పోయాడు

అతను పరారీలో ఉన్నాడని మరియు చామరాజ్‌నగర్‌లో అదుపులోకి తీసుకున్నట్లు మీడియాలో కథనాలు వచ్చాయి.ప్రతిమ చాలా ధైర్యవంతురాలు, అక్రమ గనుల మీద దాడి చెయ్యడానికి, వారి మీద కఠిన చర్యలు తీసుకోవడానికి ఆమె ఇంత వరకు వెనుకాడలేదు అని అన్నారు. ప్రతిమ తచాలా ధైర్యవంతురాలిగా డిపార్ట్‌మెంట్‌లో మంచి పేరు తెచ్చుకుందని, ఇటీవల కొన్ని చోట్ల దాడులు నిర్వహించిందని ఆశాఖకు చెందిన సీనియర్ అధికారి దినేష్ విలేకరులతో అన్నారు. ప్రతిమకు శత్రువులు ఎవరూ లేరని, కొత్త నిబంధనల ప్రకారం ఆమె తన పనిని చక్కగా చేసిందని, దాని వల్ల ఆమెకు డిపార్ట్‌మెంట్‌లో మంచి పేరు వచ్చిందని దినేష్ తెలిపారు.

బెంగళూరు గ్రామీణ ప్రాంతంలో ఉద్యోగం చేసే ప్రతిమ శివమొగ్గలోని ఓ కాలేజీలో ఎంఎస్సీ చేసింది. బెంగళూరు సమీపంలోని రామనగర కార్యాలయంలో ఏడాదిపాటుగా ప్రతిమ ఉద్యోగం చేస్తున్నదని పోలీసులు అంటున్నారు. శనివారం సాయంత్రం కార్యాలయంలో పని ముగించుకున్న ప్రతిమను ఆమె డ్రైవర్ బెంగళూరులోని సుబ్రమణ్యపురలోని ఆమె ఇంటికి దింపాడు.

కర్ణాటక మైన్స్ అండ్ జియాలజీ శాఖలో పనిచేస్తున్న ప్రతిమా కెఎస్ అలియాస్ ప్రతిమా (45) బెంగళూరులోని సుబ్రహ్మణ్యపురలోని ఆమె ఇంట్లో దారుణ హత్యకు గురైంది. ఈ కేసు ఇప్పుడు కర్ణాటక రాష్ట్రాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ప్రతిమా హత్యపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. దీని వెనుక రియల్ ఎస్టేట్ మాఫియా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

ప్రతిమా హత్యకు గల అసలు కారణం విచారణ తర్వాతే తేలనుందని పోలీసు అధికారులు అంటున్నారు. అయితే ప్రతిమా సహోద్యోగి ఒకరు కన్నడ మీడియాకు ఇచ్చిన స్టేట్‌మెంట్ కేసును మలుపు తిప్పింది. కర్ణాటక పర్యావరణ శాఖ సీనియర్ అధికారి ఒకరు విలేకరులతో మాట్లాడుతూ ప్రతిమా చాలా చురుకైన మహిళ అని, ఆమె కష్టపడి పనిచేయడం వల్లే డిపార్ట్‌మెంట్‌లో మంచి పేరు తెచ్చుకుందని చెప్పారు.'

ప్రతిమా చాలా ధైర్యవంతురాలు, అక్రమ గనుల మీద దాడి చెయ్యడానికి, వారి మీద కఠిన చర్యలు తీసుకోవడానికి ఆమె ఇంత వరకు వెనుకాడలేదు అని అన్నారు. ప్రతిమా చాలా ధైర్యవంతురాలిగా డిపార్ట్‌మెంట్‌లో మంచి పేరు తెచ్చుకుందని, ఇటీవల కొన్ని చోట్ల దాడులు నిర్వహించిందని ఆశాఖకు చెందిన సీనియర్ అధికారి దినేష్ విలేకరులతో అన్నారు. ప్రతిమాకు శత్రువులు ఎవరూ లేరని, కొత్త నిబంధనల ప్రకారం ఆమె తన పనిని చక్కగా చేసిందని, దాని వల్ల ఆమెకు డిపార్ట్‌మెంట్‌లో మంచి పేరు వచ్చిందని దినేష్ తెలిపారు.

## పంచకర్లకు ఘన స్వాగతం పలికిన జన సైనికులు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జనసేన పార్టీ విశాఖపట్నం ఉమ్మడి రూరల్ జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పదవీ బాధ్యతలు స్వీకరించి అన్ని నియోజకవర్గాల పర్యటనలో భాగంగా మొదటిసారి పెందుర్తి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా పరవాడ మండలం జన సైనికులు ఘన స్వాగతం పలికారు. దేశపాత్రునిపాలెం నుంచి మొదలై సినిమా హాల్ జంక్షన్ పరవాడ గ్రామం ఎమ్మార్వో ఆఫీస్ లంకెలపాలెం జంక్షన్,సబ్బవరం మండలం మీదగా పెందుర్తి మండలం సుజాతనగర్ జంక్షన్ వరకు భారీ బైక్ ర్యాలీ, మరియు కారు ర్యాలీని జన సైనికులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, జనసేన పార్టీ సీనియర్ నాయకులు మోటూరు సన్యాసినాయుడు, దుల్ల రామానాయుడు, బుగిడి రామ గోవిందరావు, పిళ్ళా శివ కృష్ణ, బలిరెడ్డి అప్పారావు కాంట్రాక్టర్, నరసింగ రావు, గొన్న రమాదేవి, సుందరపు శ్రీను, సర్వ సిద్ధి సన్యాసిరాజు, మడక రాజు నాయుడు, మడక రమణ మరియు పెద్ద ఎత్తున పెందుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు వీర మహిళలలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్సులో కనీస సౌకర్యాలు మెరుగుపరచాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే వారి ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఆర్టీసీ బస్సు కాంప్లెక్స్ ను నిర్వహించడం అధికారుల అలసత్వానికి అద్దం పడుతుందని వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ అన్నారు. జిల్లా ప్రధాన కేంద్రమైన అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ గ్రామీణ ప్రాంత వాసులు ముఖ్యమైన బస్సు కాంప్లెక్స్ అని అన్నారు. ఈ మేరకు సోమవారం అనకాపల్లి డీపీఎంవో పద్మావతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ అనకాపల్లి కాంప్లెక్స్ లో కనీస అవసరాలు అయిన త్రాగునీరు, మరుగుదొడ్లు నిర్వహణ సరిగ్గా జరగడం లేదు. ప్లాట్ఫారంలో స్లాబులు పెచ్చులూడి పడుతున్నాయని దీనివల్ల ప్రయాణికులకు ప్రమాదాలు జరగవచ్చునని ఆందోళన వ్యక్తం చేశారు అలాగే ప్లాట్ఫారాల వద్ద ఏర్పాటు చేసిన టీవీలు కూడా పనిచేయడంలేదు. కనీసం ఫ్యాన్లు కూడా ఏర్పాటు చేయకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే ఎక్స్ ప్రెస్ బస్సులు అనకాపల్లి కాంప్లెక్సుకు రాకుండా హైవే మీద నుంచి రాజమండ్రి, విజయవాడ, హైదరాబాద్ దూర ప్రాంతాలకు వెళ్లే ఎక్స్ ప్రెస్ బస్సు సర్వీసులు అనకాపల్లి జిల్లా కేంద్రం అయినప్పటికీ అనకాపల్లి పట్టణంలో గల ఆర్టీసీ కాంప్లెక్సు లోపలికి రాకుండా హైవే మీద నుంచే వెళ్లి పోవడంవల్ల ప్రయాణికులు ముఖ్యంగా మహిళ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. . కావున ఎక్స్ప్రెస్ బస్సు సర్వీలు అన్నింటికీ అనకాపల్లి బస్సు డిపోలో తప్పనిసరిగా హాల్టు కల్పించాల్సిందిగా కోరారు. అలాగే అనకాపల్లి తుంపాల సీతానగరం మీదగా చోడవరం వరకు గతంలో బస్సు సర్వీసులు నడిపేవారిని దానిని తిరిగి పునరుద్ధరించాలని ఆయన కోరారు.

' కార్యక్రమంలో బొడ్డపాటి చినరాజారావు, సిలపరశెట్టి బాబీ బుద్ధ శివనాయుడు, దాడి ఈశ్వరరావు, ఇంటి త్రినాథ్, దాడి గణేష్, వామాల కాశీ, దాడి రాము. పీఎస్కే నాయుడు, ఆళ్ల ప్రవీణ్ కుమార్, కర్రి అప్పాజీ, కటారి దేముడు, కొత్త గోపాలకృష్ణ, పొలిమేర సత్తిబాబు, మళ్ల రామచంద్రరావు, వేగి పవన్ కుమార్, ఉండ్రాళ్ల కన్నారావు, ఒమ్మి శ్రీను, మారిశెట్టి శ్రీ శ్రీను, కాండ్రేగుల సాంబశివరావు, కాండ్రేగుల చందు, సాలాపు నాగేంద్రబాబు, తన తదితరులు పాల్గొన్నారు.

# ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి తీసుకెళ్లేది పుస్తకాలే !



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సమాజంలో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి తీసుకెళ్లగలిగే శక్తి పుస్తకాలకు మాత్రమే ఉందని జిల్లా అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ) బి.విజయభాస్కర్ పేర్కొన్నారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు-నెహ్రూ యువ సంఘటన్, కేంద్ర హోం మంత్రిత్వ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న 'గిరిజన యువత ఎక్ఛేంజ్ కార్యక్రమాలు'లో భాగంగా జార్ఖండ్, ఒరిస్సా, చత్తీస్‌ఘడ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన ఎంపిక చేసిన 9 జిల్లాల నుంచి 200 మంది గిరిజన యువత (విద్యార్థులు) అనకాపల్లి శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో జరిగిన చర్చా కార్యక్రమానికి ఏఎస్పీ విజయభాస్కర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పుస్తకాల పట్ల మర్యాదగా వ్యవహరించడం ద్వారా సంస్కృతిని గౌరవించాలన్నారు. ఉజ్వల భవిష్యత్తు కోసం యువత ముందు నుంచీ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని, ఎంచుకున్న కెరీర్‌లో విజయం సాధించడానికి నైపుణ్యాలు, జ్ఞానం, అనుభవాన్ని పెంపొందించుకోవాలన్నారు. యువత ఎక్ఛేంజ్ కార్యక్రమాలు వ్యూహాలను అభివృద్ధి చేసుకోవడానికి దోహదపడతాయన్నారు. కెరీర్ నైపుణ్యాలను అన్వేషించ డానికి విస్తృత దృక్పథాన్ని అనుసరించాలన్నారు. అవగాహన లేమి, అనిశ్చితితో కొద్ది మంది విద్యార్థులుతప్పుడు కేరీర్‌లను ఎంపిక చేసుకుంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు జీవన న్కైపుణ్యాలు విద్యార్థుల శారీరక ఆరోగ్యం, మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. ప్రణళికతో చదివితే ... కొలువు సులువని, చరిత్ర, సంస్కృతిపై విద్యార్థులు పట్టు సాధించాలన్నారు. ఉద్యోగ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు 'ఏం చదవాలి ? ఎలా చదవాలి ? భయాన్ని ఎలా తొలగించుకోవాలి ?' అనే అంశాలపై ఏఎస్పీ విజయభాస్కర్ విద్యార్థులకు వివరించారు. సామాజిక బాధ్యతగా 'స్థానికులు' శ్రీ గౌరీ గ్రంథాలయాన్ని 8దశాబ్ధాలుగా నడపడం అభినందనీయమన్నారు. నిరంతర శ్రమ, చిత్తశుద్ధితోపాటు సాధించాలన్న కసితో ముందుకు సాగితేనే ప్రభుత్వ ఉద్యోగం సాధ్యమవుతుందన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులందరూ ప్రతి అంశాన్నీ విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేయాలని, ఆత్మన్యూనత నుంచి ఆత్మవిశ్వాసం పెంచుకోవడానికి కృషిచేయాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఏఎస్పీ విజయభాస్కర్ అన్నారు.

నెహ్రూ యువ కేంద్రం ఉమ్మడి విశాఖపట్నం జిల్లా యూత్ ఆఫీసర్ జి. మహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు కాండ్రేగుల వెంకటరమణ, శ్రీ గౌరీ గ్రంథాలయ అధ్యక్షుడు డి.నూకఅప్పారావు, మాజీ కార్యదర్శి మళ్ల బాపునాయుడు, ఎస్.వై.కె.జాతీయ అవార్డు గ్రహీత ఆర్.లీలాప్రసాద్‌రెడ్డి, యలమంచిలి మండల విద్యాశాఖధికారి వై.మీనాక్షి, బి.చంద్రశేఖర్, బొడ్డేడ జగ్గఅప్పారావు, ఎం.శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎస్పీ బి.విజయభాస్కర్‌ను నెహ్రూ యువకేంద్రం, శ్రీ గౌరీ గ్రంథాలయం ఘనంగా సత్కరించింది.



# శివాజీ యూత్ ఆధ్వర్యంలో లక్కీ డిప్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శివాజీ యూత్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రులు భాగంలో లక్కీ డిప్ బహుమతులు అందించిన పీతల గోవింద్ శివాజీ పాలెం శివాజీ యూత్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రులు భాగంలో రాత్రి చుట్టుపక్కనే ఉన్న మహిళలు, స్థానిక ప్రజలు ,కమిటీ మెంబర్స్,లక్కీ డిప్ కార్యక్రమంలో పాల్గొన్న వారికి మొదటి బహుమతిగా వాషింగ్ మిషన్, రెండో బహుమతిగా మిక్సీ, మూడో బహుమతిగా గ్యాస్ స్టవ్ ,లక్కీడిప్ డ్రా లో గెలిచిన వారికి పీతల గోవింద్ డైరెక్టర్ ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ , బహుమతులు అందజేయడం జరిగింది కార్యక్రమంలో శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి ఉత్సవంలో పాల్గొన్న అక్కరమాని వెంకటరావు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శివాజీ పాలెం శివాజీ యూత్ ఆధ్వర్యంలో దుర్గాదేవి అనుపులో పాల్గొన్న అక్కరమాన్ని వెంకటరావు విశాఖ తూర్పు నియోజకవర్గం జీవీఎంసీ 22, 20 వార్డుల మధ్యలో ఉన్న శివాజీ పాలెం లో శివాజీ పాలెం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గాదేవి విగ్రహం అనుపు సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన విశాఖ తూర్పు నియోజకవర్గం వైకాపా సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట్రావు ఈ



కార్యక్రమంలో శివాజీ పాలెం యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆకాశవాణి కి ఆంధ్రప్రదేశ్ లో రిపోర్టర్లు అసలు లేరు

ఆకాశవాణి ఆల్ ఇండియా రేడియో కి ఆంధ్రప్రదేశ్ లో విలేకర్లు ఎవరూలేరని,కాజువల్ అనౌన్సర్ లుగా పనిచేస్తున్న వారు ప్రాంతీయ వార్త విభాగంలో ఉండరని కనుక వారి వివరాలు తమవద్దలేవని, ఆకాశవాణి విజయవాడ ప్రాంతీయ వార్త విభాగం, అసిస్టెంట్ డైరెక్టర్ (న్యూస్ ) కడపకు చెందిన ఆర్ వి సూర్యనారాయణ రెడ్డి సమాచార హక్కు చట్టం 2005 క్రింద అడిగిన వివరానికి సమాధానంగా 26-7-2023 వ తేదీన రాతపూర్వకముగా తెలిపారు.అలాగే విశాఖపట్నంలో రిపోర్టర్ ఎవరూలేరని,తమ రికార్డుల ప్రకారం జోగినాయుడు గారు రిపోర్టర్ గా నియమితులు కాలేదని కూడా ఆ వివరాల్లో పేర్కొన్నారు. ఇది సమాచారం హక్కుక్రింద ఆర్. వి సూర్యనారాయణ రెడ్డి, కడప వారు అడిగిన వివరాలకు అధికారకంగా శ్రీ సాయి వెంపాటి,అసిస్టెంట్ డైరెక్టర్ (న్యూస్) ఆకాశవాణి, విజయవాడ వారు తెలిపిన అధికారిక నిర్ధారణ. అయితే అసలు ఆల్ ఇండియా రేడియో కి ఆంధ్రప్రదేశ్ లోనే రిపోర్టర్లు ఎవరూలేరని దీనితో నిర్ధారణ జరింగింది. కాని కొన్ని జిల్లాల్లో ఆకాశవాణి రిపోర్టర్లుగా ప్రభుత్వ అక్రీడేషన్లు పొందినట్లు తెలియవచ్చింది. ఇది ఎలా సాధ్యం. పైగా ఆకాశవాణి, దూరదర్శన్ ల విలేకర్లుగా చలామణి అవుతూ ప్రభుత్వరాయితీలు పొందటం, నిబంధనలకు విరుద్ధంగా జర్నలిస్ట్ యూనియన్ లీడర్లుగా వ్యవహారిస్తూ కొందరిని మోసం చెయ్యటం, ఈ పదవి పేరుని దుర్వినియోగం చెయ్యటం జరుగుతోందని ఆరోపణలు న్నాయి. అసలు సంబంధిత రాష్ట్ర స్థాయి ఆకాశవాణి వార్తా విభాగం అధికారే ఎవరు రిపోర్టర్లు లేరు అని ఒకవేళ విజయవాడ, విశాఖపట్నం లలో పని చేసే కాజువల్ అనౌన్సర్లు ప్రాంతీయ వార్త విభాగం పరిధి లో ఉండరని పేర్కొంటే రిపోర్టర్లు కాని వారు ఎలా అక్రీడేషన్లు పొందారో సమాచార శాఖ ఉన్నతధికారులు విచారణ జరిపి అక్రిడేషన్ ల దుర్వినియోగం అరికట్టాలి. అలాగే ఎవరైనా ఆకాశవాణి దూరదర్శన్ ల పేరుతో ప్రభుత్వ సంస్థలో వుంటూ యూనియన్ పేరు లేదా మరో పేరుతో దుర్వినియోగం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని అర్హతలు ఉండికూడా అక్రీడేషన్ లు పొందలేకపోయిన పలువురు పాత్రికేయులము దీన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాము. ఇలా నకిలీ పత్రాలు సమర్పించి అక్రీడేషన్లు పొందిన వారి పై చర్యలు తీసుకుని అక్రీడేషన్లు వెంటనే రద్దు చెయ్యాలని కోరుతున్నాము అని జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ చలాది పూర్ణ చంద్రరావు ఒక ప్రకటన లో తెలిపారు.

# అసంపూర్తిగా "నాడు-నేడు" ఫేజ్- 2..




అమరావతి, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "నాడు-నేడు" పనులు నత్తడకన సాగుతున్నాయి. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పాఠశాలలోని విద్యార్థులు తరగతి గదులు, మౌళిక వసతులు లేక ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు మాత్రం ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందాన సాగుతున్నాయి. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ఫేజ్-2 కింద పనులు ప్రారంభించి దాదాపు18 నెలలు గడుస్తున్నా నేటికీ పూర్తి స్థాయిలో పనులు పూర్తి చేసుకున్న పాఠశాలలు శూన్యం.

ప్రభుత్వం దశల వారీగా నిధులు మంజూరు చేస్తూ నేరుగా పాఠశాల బ్యాంకు ఖాతాలో నిధులు జమ చేస్తోంది. కానీ నిధుల వినియోగంలో అధికారులు విడతల వారీగా జారీ చేస్తున్న ఉత్తర్వులు ప్రధానోపాధ్యాయులను గందరగోళానికి గురి చేస్తున్నాయి. ఫేజ్- 2 కింద ప్రారంభంలో నిధులను విడుదల చేసినప్పటికీ పదోన్నతులు, ట్రాన్స్‌ఫర్‌లు రావడంతో ప్రస్తుతం పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు మరొక చోటకు వెళ్ళడం వంటి సాకులతో నాడు-నేడు ఫేజ్-2 పనులను గాలికొదిలేశారు.

ప్రారంభ దశ నుండే పనులను నత్తనడకన నిర్లక్ష్యంగా చేపట్టడం, నిధుల వినియోగంలో గందరగోళం వెరసి ఫేజ్- 2 కింద ఎంపికయిన పాఠశాలలు తరగతుల నిర్మాణానికి నోచుకోక కొన్ని చోట్ల పునాదులు, మరి కొన్ని చోట్ల మొండి గోడలు దర్శనమిసున్నాయి. విద్యార్థులు మాత్రం తరగతి గదులు లేక అనేక అవస్థలు పడుతున్నారు.

**నిధులు దుర్వినియోగం కాకూడదనే.**

గతంలో అదనపు తరగతి గదుల మరమ్మతులు, నిర్మాణం చేపట్టాలంటే టెండర్‌లు ప్రకటించి పనులు కాంట్రాక్టర్‌కు అప్పగించాల్సి ఉండేది. ఇలా అప్పగించడం వల్ల ఆయా కమీషన్ల రూపంలో విడుదల చేసిన నిధులలో 50 శాతం కాంట్రాక్టర్‌కు వెళుతుండటం, నాణ్యత లోపించడం వల్ల ప్రభుత్వ నిధులు బారీగా దురినియోగం జరుగుతుందని వైసీపీ ప్రభుత్వం ఈ విధానానికి స్వస్తి పలికింది.

పాఠశాల పేరెంట్స్ కమిటీ, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులను భాగస్వాములను చేస్తూ నిర్మాణ పనులను అప్పగించింది. సీఆర్పీలు, ఎంఈవో, సమగ్ర శిక్ష, ఆర్‌డబ్ల్యూస్, పంచాయితీ రాజ్, సచివాలయ ఉద్యోగులను పనులలో బాధ్యులను చేస్తూ నిర్మాణ నాణ్యతా ప్రమాణాలను పాటించాలని ఆదేశాలను జారీ చేసింది. నిధులను నేరుగా పాఠశాలకి చెందిన బ్యాంకు ఖాతాకు జమ చేస్తుంది. నిధులను ఖర్చు పెట్టి పనులు చేపట్టిన అనంతరం మరలా విడతల వారీగా బ్యాంకు ఖాతాకు జమ చేస్తున్నారు.

**ఫేజ్- 2 కింద 22 వేల పాఠశాలలు ఎంపిక:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివేటువంటి విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించి కార్పొరేట్ తరహాలో ఆధునీకరించడానికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాడు-నేడు పథకానికి శ్రీ కారం చుట్టారు. రాష్ట్రంలో 44 వేల ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఈ పథకంలో భాగంగా 2020-21 విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో త్రాగునీరు, విద్యుత్, డ్రైయినేజీ వంటి తొమ్మిది రకాలైన అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ఫేజ్-1 కింద పేజీ 15,713 పాఠశాలలను ఎంపిక చేశారు.

వీటికి అంచనా వ్యయం రూ 3996 కోట్లు కాగా రూ 3834 కోట్లు నిధులు ఖర్చు చేసి పనులు పూర్తి చేశారు. ఆ తదుపరి పాఠశాలలకు అతి ముఖ్యమైన తరగతి గదుల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు ఉండాలనే పట్టుదలతో ఫేజ్-2 కింద నిర్మాణాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.

ఇందులో భాగంగా రాష్ట్ర వాప్తంగా 22,229 పాఠశాలలను ఎంపిక చేశారు. వీటి నిర్మాణానికి రూ 8 వేల కోట్ల వ్యయాన్ని అంచనా వేసి విడతల వారీగా నిధులు మంజూరు చేస్తున్నారు. నేటి వరకు రూ 3,060 కోట్లు ఫేజ్-2 కింద ఖర్చు చేసినట్లు అధికారులు లెక్కలు చూపుతున్నప్పటికీ క్షేత్ర స్థాయిలో ఒక్క పాఠశాలలో కూడా తరగతి గదుల నిర్మాణ ం పూర్తయ్యి ప్రారంభానికి నోచుకోకపోవడం గమనార్హం

**ఫేజ్- 2 ప్రారంభించి 18 నెలలు**

నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా ఫేజ్-2 కింద పనులు ప్రారంభమయ్యి 18 నెలలు గడుస్తుంది. నేటికీ ఒక్క పాఠశాలలో కూడా తరగతి గదులు పూర్తయ్యి ప్రారంభానికి నోచుకున్న దాఖలాలు లేవు. దీనివల్ల విద్యార్థులు తరగతి గదులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని చోట్ల ఇరుకు గదులలో కూర్చొని, మరికొన్ని చోట్ల పాఠశాల వరండాలో కూర్చొని పాఠాలు వినాల్సి వస్తుంది.

కొన్ని ప్రాంతాలలోని పాఠశాలల్లో స్లాబు దశలో పనులు సాగుతుండగా మరికొన్ని చోట్ల పునాది దశలోనె పనులు నిలిచివడం శోచనీయం. అత్యధిక పాఠశాలల్లో పనులు నత్తనడకన సాగుతూ ఉన్నాయి. ఇదిలా ఉంటే అదనపు తరగతి గదులు ఉన్నా ప్రభుత్వం సూచించిన త్రాగునీరు, విద్యుత్ వంటి తొమ్మిది సౌఖర్యాలు లేని పాఠశాలల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా మౌళిక వసతులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు ఆదేశాలు జారీ చేసినా వాటి ఏర్పాటుకు నోచుకోలేదు.

**అధికారులు శ్రద్ధపెట్టాలి**

ఈ విద్యాసంవత్సరం ప్రారంభంలో చేపట్టిన బదిలీలు, ప్రమోషన్‌లు, రిటైర్మెంట్ వంటి కారణాల వల్ల కొందరు ఉపాధ్యాయులు బాధ్యతల నుంచి మారడం వల్ల అదనపు తరగతుల నిర్మాణ పనులు ఆలస్యమవ్వడానికి కారణంగా కొందరు ఉపాధ్యాయులు చెబుతున్నారు.తాజాగా అక్టోబర్ నెలలో విడుదల చేసిన ఎస్ఎమ్ఎఫ్ గ్రాంటుల నుండి కొత్త కట్టడాలను చేపట్టవద్దంటూ అధికారులు ఉత్తర్వులను జారీ చేయడం ఉపాధ్యాయులను గందరగోళానికి గురిచేస్తుంది. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను విద్యార్థులకు సౌఖర్యవంతంగా అమలు చేస్తూ పాఠశాల అభివృద్ధికి బాధ్యతవహించాల్సిన ఎంఈవోలు, ఇంజనీర్లు ఇతర అధికారులు దీనిపై క్షేత్రసాయిలో సరైనటువంటి శ్రద్ధపెట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

క్షేతస్థాయిలో పనులను పరిశీలించకుండా జిల్లా స్థాయిలో నాడు-నేడు కింద నెలకు ఒకసారి రివ్యూలు నిర్వహించడం, ఎక్స్పెండీచర్ పెంచాలంటూ ప్రధానోపాధ్యాయులకు మెసేజ్‌లు పంపించి చేతులు దులుపుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పనులు పూర్తి చేయకపోవడానికి గల కారణాలు, సమస్యలను సమగ్రంగా గురించి సక్రమంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టినట్లైతే నాడు-నేడు కింద పనులు పూర్తయ్యి అనేక పాఠశాలలో నూతన తరగతి గదులు ప్రారంభానికి నోచుకునేవి.

# ఊరూరా భోజనాలు.. నేతల బెంబేలు



హైదరాబాద్, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పార్టీలకు, అభ్యర్థులకు రోజువారీ ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయి. ప్రచార సంరంభంలో భాగంగా.. గ్రామాల నుంచి పట్టణాల దాకా రోజా పెద్దసంఖ్యలో సామూహిక భోజనాలు వండుతున్నారు. రోజా వీధుల్లో తిరుగుతూ ప్రచారం నిర్వహించే వారికి నాయకులే భోజనాలు సమకూరుస్తున్నారు. దాదాపు ప్రతి గ్రామం, పట్టణంలో నిత్యం వేల మందికి భోజనాలు వండి వడ్డిస్తున్నారు. వీటి కోసం హెూటళ్లు, క్యాటరింగ్ నిర్వాహకులు పెద్దఎత్తున సరకులు కొని నిల్వ చేస్తున్నారు.

నెల క్రితం వరకూ మహారాష్ట్ర, ఛత్తీసగఢ్‌ల నుంచి భారీగా కూరగాయలు, ఉల్లిగడ్డలు ఇతర సరకులు రాష్ట్రానికి వచ్చేవి. మహారాష్ట్రకు ఉత్తరాన మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో, తూర్పున ఛత్తీస్‌గఢ్‌లోనూ అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో తెలంగాణకు కూరగాయల సరఫరా తగ్గిపోయింది. ప్రస్తుతం ఎక్కువగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక నుంచే వస్తున్నాయి. నెలక్రితం వరకూ సాధారణ రోజుల్లో హైదరాబాద్‌లోని బోయిన్‌పల్లి టోకు మార్కెట్‌కు రోజూ 21 వేల క్వింటాళ్లకు పైగా కూరగాయలు వచ్చేవి. ఇప్పుడు సగానికి సగం తగ్గిపోయినట్లు అక్కడి సిబ్బంది చెబుతున్నారు.

మరోవైపు జాతీయ మార్కెట్లలో నిత్యావసరాలకు గత నెలరోజుల్లో గణనీయంగా డిమాండు ఏర్పడిందని టోకు వర్తకులు చెబుతున్నారు. ఈ ఎన్నికల్లో ఎప్పుడూ లేనంతగా భోజనాలకే రోజూ రూ.లక్షల్లో వెచ్చించాల్సి వస్తోందని అభ్యర్థులు వాపోతున్నారు. దీనికి తోడు పెళ్లి ముహూర్తాలు, కార్తికమాసం, అయ్యప్పదీక్షలు మొదలవుతుండటంతో ఊరూరా అన్నదానాలతో సందడి వాతావరణం నెలకొంటోంది. ఇలా నిత్యావసరాలకు డిమాండ్ పెరగడంతో సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పడుతోంది.

# రైళ్లల్లో కవచ్ వ్యవస్థ అంటే ఏమిటో తెలుసా



ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ భారతదేశంలోని విజయనగరం జిల్లాలో రెండు ప్యాసింజర్ రైళ్ల మధ్య ఘోరమైన ఢీకొన్న ప్రమాదంలో 14 మంది మరణించారు మరియు యాభై మంది గాయపడ్డారు,కవచ్ అనేది రైల్వే రక్షణ వ్యవస్థ. ప్రమాదాల నుంచి రైళ్లను కాపాడే కవడం అని అర్థం. ఒకే ట్రాక్ మీద వస్తున్న రెండు రైళ్లు ఢీకొనకుండా ఆపే ఆటోమేటిక్ వ్యవస్థ. 2012లో ట్రెన్ కొలిజన్ అవాయిడెన్స్ సిస్టమ్ పేరుతో ప్రారంభమైంది. అయితే 2017 నుంచి దీన్ని తొలిసారి అమలులోకి తీసుకువచ్చారు.

రైళ్లల్లో కవచ్ వ్యవస్థ అమల్లో ఉంటే విశాఖపట్నం-పలాస , విశాఖపట్నం-రాయగడ రైళ్లు ఢీకొన్న మార్గంలో స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన ట్రెన్ కొలిజన్ అవాయిడెన్స్ సిస్టమ్ (TCAS) ఏర్పాటు చేయలేదని ఈస్ట్ కోస్ట్ రైల్వే అధికారులు సూచించారు.

**టిసిఎఎస్ - కవాచ్ అంటే ఏమిటి?**

సెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్., భారతీయ పరిశ్రమల భాగస్వామ్యంతో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన కవచ్ వ్యవస్థలో ఎన్నో ఉపయోగాలున్నాయి. పరిశోధనలు., పరీక్షలు దాటుకుని ఈ రక్షణ వ్యవస్థను వేగంగా అభివృద్ధి చేశారు

కవాచ్ అనేది యాంటీ-కొలిజన్ ఫీచర్‌లతో కూడిన క్యాబ్ సిగ్నలింగ్ రైలు నియంత్రణ వ్యవస్థ. సరళంగా చెప్పాలంటే, ఇది ఇప్పటికే ఉన్న సిగ్నలింగ్ సిస్టమ్‌పై వాచ్‌డాగ్ పాత్రను పోషిస్తుంది. ఇండియన్ రైల్వేస్ రీసెర్చ్ డిజైన్స్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (RDSO) 2012లో ప్రారంభించి 10 సంవత్సరాల కాలంలో దీనిని అభివృద్ధి చేసింది. లోకో పైలట్ రెడ్ సిగ్నల్‌ని గమనించని పక్షంలో అతనికి హెచ్చరికలు ఇచ్చేలా కవాచ్ రూపొందించబడింది మరియు ఆగిపోయే బదులు, సిగ్నల్‌ను ఓవర్‌షూట్ చేయబోతోంది. లోకోపైలట్ డిస్‌ప్లేపై హెచ్చరికలు ఇచ్చిన తర్వాత, పైలట్ గంటకు 15 కిలోమీటర్ల కంటే తక్కువ వేగాన్ని తగ్గించకపోతే, కవాచ్ సిస్టమ్ ఆటోమేటిక్‌గా బ్రేక్‌లను వర్తింపజేసి రైలును ఆపివేస్తుంది.

**కవాచ్ వ్యవస్థ ఎలా అమలు చేయబడింది?**

కవాచ్ సెటప్‌లో, ఈ సాంకేతికతను అమలు చేయడానికి మంజూరు చేయబడిన మార్గంలోని రైల్వే స్టేషన్‌లు మూడు భాగాలతో అందించబడ్డాయి. మొదటిది ట్రాక్‌లలో రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్ టెక్నాలజీ. RFID సాంకేతికత వ్యక్తులు లేదా వస్తువులను గుర్తించడానికి రేడియో తరంగాలను ఉపయోగిస్తుంది. భౌతిక సంబంధాన్ని ఏర్పరచుకోకుండా లేదా దృష్టి రేఖ అవసరం లేకుండా దూరం నుండి వైర్‌లెస్ పరికరంలో ఉన్న సమాచారాన్ని స్వయంచాలకంగా గుర్తించడానికి మరియు చదవడానికి ఇది విద్యుదయస్కాంత క్షేత్రాలను ఉపయోగిస్తుంది. రెండవది, డ్రైవర్ క్యాబిన్ అయిన లోకోమోటివ్‌లో RFID రీడర్‌లు, కంప్యూటర్ మరియు బ్రేక్ ఇంటర్‌ఫేస్ పరికరాలు అందించబడతాయి. చివరగా, రైల్వే స్టేషన్లలో టవర్లు మరియు మోడెమ్‌లు అనే రేడియో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేస్తారు.

**కవాచ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎలా పని చేస్తుంది?** రైలు ఢీకొనడానికి ప్రధాన కారణమైన లోకో పైలట్ సిగ్నల్ జంప్ చేసినప్పుడు కవాచ్ హెచ్చరిస్తుంది. సిస్టమ్ లోకో పైలట్‌ను అప్రమత్తం చేయగలదు. బ్రేక్‌లను నియంత్రించగలదు, నిర్ణీత దూరం లోపు అదే లైన్‌లో మరొక రైలును గమనించినప్పుడు స్వయంచాలకంగా రైలు కదలికను నిలిపివేస్తుంది. పరికరం రైలు కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తుంది, లోకోమోటివ్‌లకు సిగ్నల్‌లను పంపుతుంది, ఇది పొగమంచు వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులలో కూడా సహాయపడుతుంది.

రైలు ట్రాక్‌లు, లోకోమోటివ్‌లు మరియు రైల్వే స్టేషన్‌లలో కవాచ్‌లోని మూడు భాగాలు రైలు కదలికలను పర్యవేక్షించడానికి మరియు లోకోమోటివ్‌లకు ముందుగా సంకేతాలను ప్రసారం చేయడానికి పరస్పరం సంభాషించుకుంటాయి. కొండ భూగోళశాస్త్రం లేదా పొగమంచు వంటి దృశ్య అంతరాయాల వల్ల వాటి పనితీరు ప్రభావితం కాదు. నేరుగా లోకో-టు-లోకో కమ్యూనికేషన్ ఉంది మరియు లొకేషన్ మరియు ట్రాక్ ఐడిలకు సంబంధించిన సమాచారం మార్పిడి చేయబడుతుంది, ఒకవేళ రెండు రైళ్లు ఒకే లైన్‌లో ఉన్నాయని గుర్తించినట్లయితే. లోకోమోటివ్‌లు రైల్వే స్టేషన్‌లలోని టవర్‌లతో కమ్యూనికేట్ చేసే యాంటెన్నాలను కలిగి ఉంటాయి మరియు డ్రైవర్‌కు అతని మానిటర్‌లో హెచ్చరికలను ప్రదర్శిస్తాయి.

ఫిబ్రవరి 19న, ఘోరమైన బాలాసోర్ ప్రమాదానికి నాలుగు నెలల ముందు, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కవాచ్ టెస్ట్ రైడ్‌లో తన ప్రాణాలను 'పణంగా పెట్టినట్లు' పేర్కొన్నారు, ఇక్కడ రెండు రైళ్లు ఒకే ట్రాక్‌పై అత్యంత వేగంతో కదులు తున్నాయి. కానీ కవాచ్ ఆటోమేటిక్ బ్రేకులు వేయడంతో చివరికి ఒకదానికొకటి 400 మీటర్ల దూరంలో ఆగిపోయాయి.

**ఏపీలో రైలు ప్రమాదం ఎందుకు జరిగింది?**

ఆంధ్రప్రదేశ్ ప్రమాదానికి మరణించిన లోకో పైలట్ కారణమని రైల్వే మంత్రిత్వ శాఖ పేర్కొంది, ఇది మానవ తప్పిదం వల్ల సంభవించి ఉండవచ్చు. విశాఖపట్నం-పలాస రైలు బ్లాక్ సెక్షన్‌లో రెడ్ సిగ్నల్ ఇచ్చినా లోకో పైలట్ రైలును ఆపడం లేదా స్లో చేయడం లేదని రైల్వే అధికారులు తెలిపారు. కవాచ్ వ్యవస్థ అమల్లో ఉంటే ఈ ప్రమాదాన్ని నివారించే అవకాశం ఉండేదని నిపుణులు చెబుతున్నారు. 'రెడ్ సిగ్నల్‌ను ఓవర్‌షూట్ చేస్తున్నాడని సిస్టమ్ లోకో పైలట్‌ను హెచ్చరించి ఉండేది మరియు స్వయంచాలకంగా అత్యవసర బ్రేక్‌లను వర్తింపజేస్తుంది" అని వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సృష్టికర్త సుధాన్షు మణి చెప్పారు.

**కవాచ్ సిస్టమ్ ధర ఎంత?**

భారతీయ రైల్వేలకు కవాచ్‌ను అమలు చేయడానికి కిలోమీటరుకు 50 లక్షలు ఖర్చవుతుంది. కవాచ్ యొక్క ప్రస్తుత కవరేజీ కేవలం 1,500 కి.మీ మాత్రమేనని నిపుణులు అంటున్నారు మరియు ఈ రేటు ప్రకారం, రైల్వేలు మొత్తం రూట్ పొడవు 68,000 కి.మీలు ఉన్నందున అధిక సాంద్రత గల మార్గాలలో కూడా కవాచ్‌ని నిర్ధారించడానికి చాలా సంవత్సరాలు పట్టవచ్చు. "ప్రస్తుత కవాచ్ కవరేజీలో దక్షిణ మధ్య రైల్వేలో 1,400 కి.మీలు మరియు ఢిల్లీ నుండి ముంబై మరియు ఢిల్లీ నుండి కోల్‌కతా వరకు 200 నుండి 250 కి.మీ మార్గాలు ఉన్నాయి, ఇక్కడ ఇది ఇప్పటికీ పాచెస్‌లో పరీక్షలో ఉంది, ఇక్కడ 100 కి.మీ.లలో, నిరంతర సెక్షన్‌లలో కాదు. కార్యాచరణలో ఉంది," అని రైల్వే బోర్డు మాజీ అదనపు సభ్యుడు మరియు ఆర్‌డిఎస్‌ఓ మాజీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మహేష్ మంగళ్ అన్నారు.

ప్రస్తుతం భారతీయ రైల్వేలు సిగ్నలింగ్ మరియు టెలికాం బడ్జెట్ హెడ్ కింద 4,000 కోట్లు కేటాయించింది, ఇందులో కవాచ్‌ను అమలు చేసే రాష్ట్రీయ రైల్ సంరక్ష కోష్ ఫండ్ కింద 2,000 కోట్లు ఉన్నాయి. "ఈ RRSK హెడ్ నుండి, కవాచ్ కోసం ఎఫ్‌వై23-24కి దాదాపు 1,500 కోట్ల నిధుల కేటాయింపు ఉండవచ్చు. దీని నుండి, మేము ఈ సంవత్సరంలో దాదాపు 2,500 నుండి 3,000 కి.మీల సంస్థాపనను మాత్రమే అమలు చేయగలము, "అని శ్రీ మంగళ్ అన్నారు.

రెండు ప్యాసింజర్ రైళ్ల మధ్య జరిగిన ఘోరమైన ఢీకొనడంతో 14 మంది మృతి చెందగా, యాభై మంది గాయపడిన సంఘటనను ట్రాఫిక్ తాకిడి అవాయిడెన్స్ సిస్టమ్స్ అమల్లో ఉంటే నివారించవచ్చు. విశాఖపట్నం-పలాస, విశాఖపట్నం-రాయగడ రైళ్లు ఢీకొన్న రూట్‌లో దేశీయంగా అభివృద్ధి చేసిన 'కవాచ్' అనే టీసీఏఎస్‌ను ఏర్పాటు చేయలేదని ఈస్ట్ కోస్ట్ రైల్వే అధికారులు సూచించారు.

లోకో పైలట్ రెడ్ సిగ్నల్‌ని గమనించకపోతే, ఆగిపోయే బదులు, సిగ్నల్‌ను ఓవర్‌షూట్ చేయబోతున్నట్లయితే అతనికి హెచ్చరికలు ఇచ్చేలా కవాచ్ రూపొందించబడింది.

రైలు ఢీకొనడానికి ప్రధాన కారణమైన లోకో పైలట్ సిగ్నల్ జంప్ చేసినప్పుడు కవాచ్ హెచ్చరిస్తుంది. సిస్టమ్ లోకో పైలట్‌ను అప్రమత్తం చేయగలదు. బ్రేక్‌లను నియంత్రించగలదు, నిర్ణీత దూరం లోపు అదే లైన్‌లో మరొక రైలును గమనించినప్పుడు స్వయంచాలకంగా రైలు కదలికను నిలిపివేస్తుంది. పరికరం రైలు కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తుంది, లోకోమోటివ్‌లకు సిగ్నల్‌లను పంపుతుంది, ఇది పొగమంచు వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితులలో కూడా సహాయపడుతుంది.



## ఆంధ్రప్రదేశ్‌లో కమల వికాసం ఎప్పుడో ........!? అవసరం (రాజకీయ పార్టీల చరిత్ర)

సెల్ : 8522825622 నూకల సూర్యప్రకాష్

(నిన్నటి తరువాయి)

'చింత చచ్చినా పులుపు చావలేదు' అన్న తెలుగు సామెతకు అక్షరాలా సరిపోతుంది ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నాయకత్వం తీరు. దేశ వ్యాప్తంగా ఒక్కొక్క రాష్ట్రంలోనూ పట్టును కోల్పోతున్నా, ఇంకా అదే హంగూ ఆర్భాటం. అవే ప్రకటనలు ఈ అంతర్జాతీయ పార్టీవి. అధికారమే పరమావధి అందుకోసం గ్రూపులు కట్టడం, అధికారం రాగానే తాయిలాలు పంచుకోవడం.

ఆదర్శవంతమైన సామ్యవాదం సాధ్యమా?

ఆవేశపూరితమైన కమ్యూనిజం ఆచరణీయమా?

విశ్వమానవులందరికీ, ఎప్పటికీ ఆచరణీయమైన

ఏకాత్మత మానవతావాదమే పరిష్కారమా?

సమానత్వం గురించి సామ్యవాదం (సోషలిజమ్) చెపితే,

సమానత్వం కోసం పోరాడు అని కమ్యూనిజం చెపుతుంది.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవులంతా ఒక్కటే, అందరూ సమానులే,

ఏ విధమైన తారతమ్యాలు లేని సమాజం నిర్మించబడాలి అనే ఏకైక లక్ష్యంతో ఏర్పడిన వాదం 'సామ్యవాదం' అదే సోషలిజం సంఘర్షణ లేకుండా సమానత్వం సాధించాలనేదే సామ్యవాద సిద్ధాంతం.

ఏ తరహా పరిపాలనా వ్యవస్థ ద్వారానైనా సమానత్వానికి కృషి చేయాలన్నది సామ్యవాద సిద్ధాంతం. అది పెట్టుబడిదారి వ్యవస్థ ద్వారా కాని, ప్రజాస్వామ్యం ద్వారా కానీ, మతరాజ్యాల ద్వారా కానీ, రాచరిక వ్యవస్థ ద్వారా కానీ చివరకు ప్రజలందరిని ఒకే విధంగా మార్చాలన్నది సామ్యవాదం.

కానీ! ఆచరణలో సాధారణ పద్ధతులతో సమానత్వం, సామ్యవాదం (సోషలిజమ్) సాధ్యం కాదనే వాదనలోంచి పుట్టుకొచ్చినదే కమ్యూనిజం. సమానత్వం సాధించాలంటే పోరాటం ఒక్కటే మార్గమనే నినాదం నుండి రూపుదిద్దుకున్నది కమ్యూనిజం.

సమానత్వం ఉన్నతమైనదే, ఆదర్శవంతమైనదే అయినా అది సాధ్యమా అంటే! సాధ్యం కాదని ఋజువైపోయింది.

ఆవేశపూరితమైన పోరాటాలతో సమానత్వం సాధిద్దామనుకునే కమ్యూనిజం ఆచరణీయమా అంటే! వంద సంవత్సరాల కమ్యూనిజం చరిత్రలో అదికూడా ఆచరణ యోగ్యం కాదని నిరూపితమైపోయింది.

అది ఎలా అంటే! పోరాటాలతో, నిర్భంధాలతో మొదలైన కమ్యూనిజం నిరంకుశత్వం వైపుకు దారితీసి, సమానత్వం మాట అటుంచి వ్యక్తి స్వాతంత్ర్యాన్నే హరించి నియంతృత్వ ధోరణులతో అంధకారాన్నే మిగిల్చింది.

ఎంతో ఉన్నతమైన ఆదర్శవంతమైన సమానత్వం సాధించడం ఎందుకు సాధ్యం కాలేదు?

ఎందుకు సమానత్వం సాధించే లక్ష్యంతో పోరాట మార్గాన్ని ఎంచుకున్న కమ్యూనిజం ఆచరణలో విఫలమై పెట్టుబడిదారి వ్యవస్థనే ఆశ్రయించింది?

సమాజంలోని మానవులందరినీ ఒక్కటిచేసి అందరికి సకల సౌఖ్యాలను ప్రసాదించాలని కంకణం కట్టుకున్న కమ్యూనిజం ప్రజల గొంతుకులు నొక్కి, స్వేచ్చను హరించి నిరంకుశ, నియంతృత్వ ధోరణులను అవలంబించింది. అందుకు చక్కటి ఉదాహరణ చైనా, రష్యా, ఉత్తర కొరియా కమ్యూనిస్టు ప్రభుత్వాలు.

వీటిని అర్థం చేసుకోవాలంటే ప్రకృతి ధర్మాన్ని అర్థం చేసుకోవాలి. ప్రకృతిలో ఏ రెండు వస్తువులు కాని, మొక్కలు కాని, జంతువులు కాని ఒక్కలా ఉండవు. ఏ ఇద్దరు మనుషులు ఒక్కలా ఉండరు. ఇది ప్రకృతి ధర్మం. దీనికి ఒక్క ఉదాహరణతో పోల్చి చూద్దాం.

మనం మారథన్ పరుగుపందాలను చూస్తూఉంటాము. అవి 10 కి.మీ. దూరం కూడా ఉంటుంది. ఆ పరుగు పందెంలో పాల్గొన్న వారంతా ప్రారంభమైనప్పుడు ఒకే స్థానంలో ఉంటారు. అంటే ఆ పరుగుపందెంలో పాల్గొనే వారంతా ఏ విధమైన తేడాలు లేకుండా సమానంగా ఉన్నారనే కదా!

ఆ పరుగుపందెం జెండా ఊపి ప్రారంభించాక అందరు పోటీదారులు ఒక్కలాగే పరుగు అందుకుంటారు. కానీ! పోటీలో కాలం గడుస్తున్న కొలదీ వాళ్ళ పరుగులో వ్యత్యాసాలు వస్తాయి. కొందరు ముందుకు వెళితే, ఇంకొందరు వెనుకబడతారు. ఇలా పరుగు పందెంలో మొదటి వ్యక్తి గమ్యం చేరేసరికి మిగిలిన వారు వెనకాల వివిధ దూరాలలో ఉంటారు. ఎంతోమంది సగం దూరం కూడా పూర్తి చేయలేరు. కొందరైతే పరుగుపందెం నుండి తప్పుకొని పరుగెత్తలేక ప్రక్కన కూర్చుంటారు. ఇంకొందరు వెనుదిరిగి వెళ్ళిపోతారు. మరికొందరు పరుగు ఆపేసి ప్రేక్షకులతో కలిసి పరుగుపందాన్ని తిలకిస్తుంటారు. కొందరు పరుగు ఆపి నడుస్తారు. ఇలా చెప్పుకుంటూపోతే ఏ ఇద్దరూ ఒక్క విధంగా పరుగు పూర్తి చేయలేదు, చేయలేరు.

అదేవిధంగా మానవ నాగరికత ప్రారంభమై సమాజం, కుటుంబ వ్యవస్థ ఏర్పరచుకున్న మానవుడు అభివృద్ధి పథంలో ప్రయాణాన్ని మొదలుపెట్టాడు. మానవులంతా తమ శక్తి సామర్థ్యాలను బట్టి, తెలివితేటలను బట్టి, శ్రమనుబట్టి వారు అభివృద్ధి చెందుతూ వారి కుటుంబాలను సుస్థిరం చేసుకున్నారు.

ఈ విధంగా కొన్ని వేల సంవత్సరాల క్రితం ఈ ప్రపంచంలో మానవుల మధ్య జీవన పరుగుపందెం మొదలైంది. ఇలా మొదలైన జీవన పరుగులో వ్యక్తుల మధ్య అంతరాలు ఏర్పడ్డాయి. ఇలా కొన్ని తరాలు గడిచేసరికి మానవుల మధ్య ఏర్పడిన అసమానతలు ఆధారంగా వేరువేరు సమూహాలు ఏర్పడ్డాయి. అలాగే ఆ సమూహాల మధ్య భేధాలు, విభేదాలు కూడా ఏర్పడ్డాయి.

ఇలా ఏర్పడిన సమూహాల మధ్య ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలలో అసమానతల కారణంగా వారి జీవన విధానంలో కూడా అనేక మార్పులు వచ్చాయి. ఇలా అన్ని దేశాలలో, అన్ని సమాజాల్లో వివిధ వర్గాలు ఏర్పడ్డాయి.

అన్ని పాశ్చాత్య దేశాలలో భౌతికవాద సిద్ధాంతాలన్నీ మనిషిని ఆర్థిక జీవిగా మాత్రమే పరిగణించి మనిషికి భౌతిక అవసరాలు తీరిస్తే సరిపోతుందని భావించారు.

(మిగతా రేపటి సంచికలో)

# దొంగతనంగా విశాఖకు సీఎం క్యాంపు కార్యాలయం తరలించాలా?



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** సీఎం క్యాంప్ కార్యాలయాన్ని విశాఖకు అంత దొంగతనంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఏముందని, ఇది జనాన్ని సీఎం జగన్ మోసగించడం కాదా ? అని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ సూటిగా ప్రశ్నించారు. సోషల్ మీడియా వేదికగా ఆయన మాట్లాడుతూ, విశాఖపట్నానికి రుషికొండ అనేది చాలా సుందరమైన పర్యాటక కేంద్రంగా నారాయణ అభివర్ణించారు. తొలుత రుషికొండను తాను చూసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. అనంతరం కోర్టు అనుమతితో వెళ్లి రుషికొండను తిలకించానని చెప్పారు. అప్పుడు పర్యాటక రంగ అధికారులు తనతో..ఇది సీఎం క్యాంప్ కార్యాలయం కాదని, రిసెప్షన్ , డార్మెటరీ, సమావేశ, ఫంక్షన్ హాళ్లు, గదులు వగైరా అని వివరించారన్నారు. కేవలం పర్యాటక రంగ వినియోగానికి తప్ప మరొకటి కాదంటూ తనకు నొక్కి చెప్పారన్నారు. నాడు ఆ విధంగా అధికారులు చెప్పగా, ఇవాళ అది సీఎం క్యాంప్ కార్యాలయంగా మారిపోయిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం జగన్ పర్యటనకు వెళ్తేనే అక్కడ ఉన్న చెట్లను కొట్టేస్తారని, మనుషులు రానీయకుండా అడ్డుకుంటారని, అలాంటి సీఎంను పర్యాటకరంగమైన రుషికొండకు పంపిస్తారా? అని వ్యాఖ్యానించారు.

కేవలం సీఎం విలాసవంతమైన ప్రాంతంలో నివసించేందుకు రుషికొండను ఖాళీ చేయించారని విమర్శించారు. ఈ విషయంలో తనను ప్రభుత్వం, అధికారులు మోసగించారని దీనిపై తాను చీటింగ్ కేసు పెట్టవచ్చు కదా ? అని ఆగ్రహం వ్యక్తంచేశారు. సీఎం క్యాంపు కార్యాలయాన్ని విశాఖకు ఇంత దొంగతనంగా, కుట్రపూరితంగా తీసుకెళ్లడం ఎందుకని నిలదీశారు. ఇది పిరికిపంద చర్యగా నారాయణ పేర్కొన్నారు, సీఎం ఈ తరహా మోసపూరిత విధానాలను నారాయణ తీవ్రంగా ఖండిరచారు.

# గేట్లకు తాళాలు.. గదుల మూసివేత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పాఠశాలల యాజమాన్యం సహాయ నిరాకరణతో పోలింగ్ కేంద్ర అధికారుల (బీఎల్‌ఓ)కు అవస్థలు తప్పలేదు. నియోజకవర్గ స్థాయి ఓటరు నమోదు అధికారులు పట్టించుకోకపోవడంతో రెండు రోజులపాటు ఎండలోనే బీఎల్‌ఓలు ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించాల్సిన దుస్థితి ఏర్పడింది. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్ల పరిశీలన, నమోదుల కోసం వచ్చిన ప్రజలూ ఇబ్బందులు పడ్డారు. దక్షిణ నియోజకవర్గ పరిధి హిందూరీడింగ్ రూమ్ సమీపంలోని ఆర్‌సీఎం పాఠశాలలో 124 నుంచి 127 వరకు నాలుగు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పాఠశాల యాజమాన్యం శనివారం గేట్లు తెరవలేదు. దీంతో పాఠశాల పక్కనే మురుగు కాలువ చెంతన బీఎల్‌ఓలు కూర్చుని దరఖాస్తులు స్వీకరించారు. రెండోరోజు ఆదివారం సెలవు దినమైనప్పటికీ పాఠశాల గేట్లు తెరిచేందుకు యాజమాన్యం ససేమిరా అంది. స్థానికంగా ఉన్న ఎన్నికల అధికారులు ప్రయత్నాలు చేసినా స్పందించలేదు. మళ్లీ ఎండలోనే బీఎల్‌ఓలు నిరీక్షించక తప్పలేదు. తమ ఇళ్ల పక్కన దరఖాస్తులు స్వీకరించవద్దంటూ స్థానిక నివాసితులు బీఎల్‌ఓలపై ఒత్తిడి తెచ్చారు. ఏదో ఒక విధంగా సాయంత్రం వరకు అక్కడే శిబిరాన్ని కొనసాగించారు.

ఇదే నియోజకవర్గ పరిధి సెయింట్ ఆంథోని పాఠశాల ఆవరణలో సైతం బీఎల్‌ఓలకు చేదు అనుభవమే ఎదురైంది. ఈ పాఠశాలలో 196, 197, 198 మూడు పోలింగ్ కేంద్రాలున్నాయి. ఇక్కడ గేట్లు తెరిచి ఉన్నప్పటికీ లోపల గదులకు తాళాలు వేశారు. కూర్చోవడానికి బల్లలు, కుర్చీలు వేయలేదు. రెండు రోజుల పాటు బీఎల్‌ఓలు నిలబడే దరఖాస్తులు స్వీకరించారు. ఈ రెండు పాఠశాలలు గతంలో ఎయిడెడ్ విద్యాలయాలు కావడం గమనార్హం. ఈ విషయం అధికారులకు తెలిసినప్పటికీ పోలింగ్ కేంద్రాలను కొనసాగించడం విమర్శలకు దారి తీసింది. వైకాపా ప్రభుత్వం ఎయిడెడ్ విద్యా వ్యవస్థను రద్దు చేసినందుకు యాజమాన్యాలు ఇలా సహాయ నిరాకరణ చేస్తున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి పాక్షిక స్పందన**

సంక్షిప్త ఓటరు జాబితాల సవరణలో భాగంగా జిల్లాలో రెండురోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక ప్రచార కార్యక్రమానికి పాక్షిక స్పందన లభించింది. తొలిరోజు ఓటర్ల నుంచి పెద్దగా స్పందన రాలేదు. రెండో రోజు ఆదివారం సెలవు దినం కావడంతో ఓ మోస్తరుగా ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్లారు. పేర్లు లేకుంటే నమోదులకు అక్కడికక్కడే దరఖాస్తులు అందజేశారు. అయితే పోలింగ్ కేంద్రాల అధికారులు (బీఎల్‌ఓ) సమయ పాలన పాటించలేదనే విమర్శలు వచ్చాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రంగానే ఉంది.

ఇప్పటికే ఓటరు జాబితాల సవరణపై పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. ఈ తరుణంలో పోలింగ్ కేంద్రం స్థాయిలో చేపట్టిన ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించలేదనే విమర్శలు వచ్చాయి. మొదటి రోజు వెయ్యి లోపే దరఖాస్తులు రాగా, రెండో రోజు భారీగా వచ్చినట్లు సమాచారం.

చనిపోయిన, వలస వెళ్లిన ఓటర్ల వివరాలు జాబితాల్లో పలుచోట్ల దర్శనమిచ్చాయి. సంబంధితులకు తపాలా శాఖ ద్వారా నోటీసులు పంపామని, వారి నుంచి వచ్చే సమాధానాల ఆధారంగా తదుపరి చర్యలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 1941 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి.

## తాడేపల్లిగూడెంలో ఏపిజెయు రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు

**తాడేపల్లిగూడెం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఏ పి జె యు ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈనెల 24,25 తేదీలలో రెండురోజులపాటు తాడేపల్లిగూడెంలో నిర్వహించనున్నట్లు ఏ పి జె యు రాష్ట్ర ప్రధానకార్యదర్శి తూము పార్ధ సారధివరప్రసాద్, ఉపాధ్యక్షులు బండి నాగరాజులు ఒక మీడియా ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సమావేశాలలో తమ రాష్ట్ర యూనియన్ అనుబంధమైన ఆల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సమావేశం, అలాగే ఏ పి జే యు 35 వ వార్షికోత్సవాలు నిర్వహించే ప్రదేశం,తేదీలు, నిర్ణయించటం జరుగుతుందని, ఈ సమావేశానికి ఏ పి జె యు వ్యవస్థపాక సభ్యులు,తమ జాతీయ యూనియన్ అయిన ఆల్ ఇండియా న్యూస్ పేపర్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (ఏ ఐ ఎన్ ఈ ఎఫ్ ) సీనియర్ ఉపాధ్యక్షులు చలాది పూర్ణచంద్ర రావు, పలువురు ప్రజాప్రతినిధులు అతిధులుగా పాల్గొంటారని వారు తెలిపారు.

రాష్ట్రప్రభుత్వం జర్నలిస్ట్ లకు 3 సెంట్ల ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు నిర్ణయించటం పట్ల ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఐదు ఏళ్ళు అక్రిడేషన్ కలిగి వుండాలన్న నిభందన మినహాయించి ఆయా జిల్లాల,డివిజనల్ సమాచారశాఖ అధికారుల రికమెండేషన్ మేరకు ఇవ్వాలని, కారణం 20 ఏళ్ళు సీనియారిటీ ఉన్నప్పటికీ పలువురు జర్నలిస్టులకు కొన్ని నిభందనలు అడ్డంకి తో అక్రిడేషన్ లు పొందలేక పోయారన్నారు.

అక్రిడేషన్ల కమిటీల్లో యూనియన్లకు ప్రాతినిథ్యం తొలగించటం వలెనే అనర్హులకు గతంలో లా అక్రిడేషన్లు పొందటం సాధ్యం కాలేదని, అలాగే ఇళ్ల స్థలాలను కూడా యూనియన్లకు ఏమాత్రం ప్రమేయం లేకుండా నేరుగా సమాచారం శాఖ ద్వారానే పొందెందుకు ప్రభుత్వం ఆదేశాలివ్వాలని సారధి, నాగరాజు కోరారు.

ఇల్లాస్థలాలు ఇస్తున్నట్లు ప్రభుత్వత్వం నిర్ణయించగానే కొందరు నకిలీ నేతలు తయారయ్యి ప్రకటనలు ఇస్తున్నట్లు తెలుస్తోంది, కొందరు 35 ఎళ్లక్రితం స్థాపించి ఉమ్మడి రాష్ట్రంలోనే రెండవదిగా వున్న ఏ పి జె యు పేరుతో ను, ఒకరిద్దరినీ యూనియన్ నుండి తొలగించిన వారు తమ యూనియన్ కి సమీప పేరు వచ్చేటట్లు గా ప్రకటనలు జారీచేస్తూ వంచనకు పాల్పడుతున్నట్లు కొందరు సభ్యులు తమ దృష్టికి తెచ్చారని అలాంటి వారిని అటు అధికారులు, ఇటు యూనియన్ సభ్యులు ఎవరు నమ్మవద్దని, అలా ఏ పి జె యు పేరుతో వ్యవహరించే వారిపై క్రిమినల్, న్యాయ పరమైన చర్యలు తీసుకుంటామని సారధి, నాగరాజు లు హెచ్చరించారు.

# వైసీపీకి ఫిరాయింపుల ఫీవర్

**అమరావతి, (విశాఖ సమాచారమ్):** అధికార వైసీపీని ఫిరాయింపుల ఫీవర్ పట్టుకుందా? అందుకే అసంతృప్త ఎమ్మెల్యేలు, నేతలు పార్టీని వీడకుండా ఉండేలా అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వ్యూహాత్మకంగా దశల వారీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారా? ఇదే విషయమై ప్రజల్లో చర్చ జరుగుతోంది. ప్రతిపక్ష నేత చంద్రబాబు అరెస్టుకు ముందు, కొందరు వైసీపీ ఎమ్మెల్యేలు తమకు టచ్‌లో ఉన్నట్లు ఆయన ప్రకటించారు. అది వైసీపీ నేతల్ని ఇరకాటంలో నెట్టినట్లయింది. అయితే అప్పటికే వైసీపీలో చాలా మంది ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారు. జగన్ అధికారంలోకి వచ్చి, సీఎంగా బాధ్యతలు స్వీకరించాక చాలామంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు అపాయింట్ మెంట్లు లేవు. కొంత మంది ముఖ్యనేతలూ సీఎంను కలవలేకపోయారు. దీంతో వారి నియోజకవర్గాల్లో ప్రజా సమస్యలు, అభివృద్ధి నిధుల మంజూరు తదితర అంశాలకు ఎక్కడికక్కడే బ్రేక్ పడిరది. అతి కొద్దిమందికే నేరుగా సీఎంను కలుసుకుగోగలుగుతున్నారు. ఈ క్రమంలో తమకు సీఎం దగ్గరకు నేరుగా పోయే అవకాశం లేకపోవడంపై ఎమ్మెల్యేలు లోలోపల అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. దానికితోడు ఐ ప్యాక్ సర్వేల ఆధారంగా టికెట్ల కేటాయింపుపైనా ఆగ్రహంతో ఉన్నారు. తాము ప్రజల ఆశీస్సులతో ఎన్నికైతే, దానిని పక్కనపెట్టి సర్వేల ఆధారంగా టికెట్లు ఇవ్వడంపై ఎమ్మెల్యేలు ఆగ్రహం చేస్తున్నారు. దీంతో వచ్చే ఎన్నికల్లో చాలా మంది వైసీపీకి దూరమయ్యేందుకు సిద్ధమైనట్లు సమాచారం. దీన్ని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలు, నియోజవర్గ ఇన్‌చార్జిలు ప్రజల్లో ఉండేలా దశల వారీ కార్యచరణను సీఎం రూపొందించారు. ఇప్పటికే 'గడపగడపకు మన ప్రభుత్వం' చేపట్టి ఆ కార్యక్రమంలో వెనుబడ్డ వారిని సీఎం పిలిపించి, గట్టిగా హెచ్చరించిన సందర్భాలున్నాయి. పద్ధతి దూర్చుకోకుంటే వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఉండబోవని హెచ్చరించడంతో, సీనియర్లు సైతం గడప గడపకు వెళ్లాల్సిన పరిస్థితి ఎదురైంది. అ తర్వాత జగనన్న సురక్ష, జగనన్న ఆరోగ్య రక్ష తదితర కార్యక్రమాల్లోనూ ఎమ్మెల్యేలను భాగస్వాముల్ని చేశారు. ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, ఓసీ, మైనార్టీ ఎమ్మెల్యేలను పూర్తిగా సామాజిక సాధికార సదస్సు యాత్రల పేరుతో రెండు నెలలపాటు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటింపజేస్తున్నారు. మళ్లీ వై నీడ్ ఏపీ సీఎం జగన్, ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాలను నిర్వహించబోతున్నారు. వాటన్నిటిలోనూ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్యనేతల భాగస్వామ్యమే అధికంగా ఉండేలా సీఎం దిశానిర్దేశం చేశారు. జనవరి నుంచి పెన్షన్ పథకం, ఆ తర్వాత జగనన్న చేయూత తదితర కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు ముఖ్యపాత్ర పోషిస్తారు. ఫిబ్రవరిలో వైసీపీ ఎన్నికల మేనిఫెస్టో రానుంది. అంటే దాదాపు ఎన్నికల ప్రకటన వచ్చేంతవరకు ఎమెల్యేలను, పార్టీ నేతలను ప్రజల్లో ఉంచి, వారు ఇతర పార్టీల వైపు చూడకుండా జగన్ ఈ తరహాగా మాస్టర్ ప్లాన్ తో ముందుకు పోతున్నారు.

**ఎమ్మెల్యే బరిలో వైసీపీ ఎంపీలు,**

వైసీపీ ఎంపీలలో దాదాపు ఐదుగురిని ఎమ్మెల్యేలుగా బరిలో దించాలనే యోచనలో సీఎం ఉన్నట్లు తెలిసింది. మరికొంత మంది మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలను ఎంపీలుగా పోటీకి దించనున్నారు. దీంతో ఎవరి సీట్లకు గండి వడుతుందోననే ఆందోళనలో వారంతా ఉన్నారు. ఉత్తరాంధ్రలోని విశాఖ ఎంపీ సత్యనారాయణను ఎమ్మెల్యేగాను, భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్‌ను ఎంపీగా పోటీ చేయించే అలోచనలో వైసీపీ ఉంది. రాజమహేంద్రవరం, తిరుపతి, బాపట్ల ఎంపీలను ఎమ్మెల్యేలుగా బరిలోకి దించుతారని సమాచారం. ఈ మార్పులతో వైసీపీ సిట్టింగ్‌లలో కలవరం నెలకొంది. కొంత మంది సీనియర్ మంత్రులకూ ఉద్వాసన వలికే అవకాశముంది. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో భారీగా అభ్యర్థుల్ని మారుస్తారని తెలిసింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు 15 నుంచి 20 మందికి టికెట్లు ఉండబోవనే సంకేతాల్ని సీఎం ఇచ్చారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లోని సిట్టింగ్‌లు అసంతృప్తిగా ఉన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుని 175/175 గెలుపే లక్ష్యంగా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో జగన్ నిమగ్నమయ్యారు. ఎన్నికలకు ఇంకా నాలుగైదు నెలల గడువు ఉండటంతో టికెట్లపై సీఎం జగన్ దృష్టి పెట్టారు. చాలా మంది సిట్టింగ్‌లకు టిక్కెట్లు కొలిక్కివచ్చాయి. ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే తొలి జాబితా ప్రకటిస్తారనే వార్తలు బయటకు వస్తున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని చేర్పులు, మార్పులతో వైసీపీ టికెట్ల జాబితా ఉంటుందని ఆ పార్టీ నేతలు పేర్కొంటున్నారు. దీంతో అటు ప్రజల్లో ప్రజాప్రతినిధులు, నేతల్ని ఉంచుతూ పరోక్షంగా సామాజిక సాధికార బస్సు యాత్రలతో జగన్ ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు.




**సాధికార వేదికలపై ఎమ్మెల్యేల గెలుపు ప్రకటనలు**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సాధికారిత పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర కొనసాగుతోంది. ఉత్తరాంధ్ర, ఆంధ్రా ప్రాంతాన్ని ఎంచుకుని రోజుకో నియోజవర్గం చొప్పున, మొత్తం మూడు నియోజకవర్గాల చొప్పున యాత్రలు, సభల్ని నిర్వహిస్తున్నారు. ఎస్సీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు హాజరై ఈ ప్రభుత్వంలో ఆయా వర్గాలకు మేలు జరిగిందంటూ హడావుడి చేస్తున్నారు. వారం రోజుల నుంచి ఆయా నియోజవర్గాలు ఎమ్మెల్యేలు, ఇన్చార్జుల అధ్వర్యంలో బస్సు యాత్రలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం వైసీపీకి 151 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలున్నారు. వారిలో నలుగుర్ని ఆ పార్టీ సస్పెండ్ చేసింది. టీడీపీ నుంచి మరో నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీకి మద్దతిస్తున్నారు. వారిలో టికెట్లు ఎవరికి వస్తాయనే దానిపై ఇంతవరకు స్పష్టత లేదు. సామాజిక యాత్రల్లో ఎమ్మెల్యేల అధ్యక్షతన సమావేశాలను నిర్వహిస్తూ రాబోయే ఎన్నికల్లో వారిని గెలిపించాలంటూ మంత్రులు, ఎంపీలు, వైసీపీ సీనియర్ నేతలు ప్రకటిస్తున్నారు. అటు సర్వేల నివేదిక ఆధారంగా టికెట్లు ఇస్తామని సీఎం పదే చెబుతుండగా, ఇటు సామాజిక సాధికార సభల్లో వేదికలపై సిట్టింగ్ ఎమ్మెల్యేల్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రకటించడం వైసీపీ నేతల్లో గందరగోళానికి దారితీస్తోంది. ఈ ప్రకటనలు, సభలతో పార్టీకి మేలుకంటే, నష్టం అధికంగా ఉంటుందన్న ఆందోళన వైసీపీ ముఖ్య నాయకత్వంలో మొదల్కెంది. సామాజిక సాధికార బస్సు యాత్రలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన మంత్రులు, ప్రజాప్రతినిధులు వైసీపీ ముఖ్య నేతలు హాజరవుతున్నారు. ఈ సభలకు వైసీపీ కోటాలో రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన బీసీ సంఘం నేత ఆర్.కృష్ణయ్య ఇంతవరకు ఎక్కడ హాజరు కాలేదు. దీంతో ఆయన కొంతకాలం నుంచి వైసీపీకి దూరంగా ఉంటున్నారనే ప్రచారమంది.

# అర్హులందరికీ ఓటు నమోదు చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అర్హులైన ప్రతి ఒక్కరికి వారి చిరునామా ప్రకారం ఓటరు జాబితాలో నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. జిల్లాలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపైన్ డే రోజైన ఆయన కసింకోట మండలం నర్సింగబిల్లిలో ఓటరు నమోదు కేంద్రాలను తనిఖీ చేశారు. ఓటర్ల జాబితాను పరిశీలించారు. ఆధార్ కార్డు లేదా ఇతర రుజువులతో ఆ కేంద్రం పరిధిలో గల 18 సం.లు నిండిన వారెవరు వచ్చినా వెంటనే వివరాలను పరిశీలించి అవసరమైన దరఖాస్తు ఫారం లో నమోదు చేయించి తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఎవరైనా ఫిర్యాదులు ఇచ్చినా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించడమే ప్రాధాన్యతగా ఉండాలన్నారు. పోలింగ్ స్టేషన్ నం.19 బీ 20 లను పరిశీలించారు.

## మేజర్ పంచాయతిలో జరిగిన అవినీతిపై జిల్లా అధికారులచే న్యాయ విచారణ జరిపించాలి

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మేజర్ పంచాయతీ లో జరిగిన అవినీతి, అక్రమాల పై ఉన్నత స్థాయి న్యాయ విచారణ జరిపించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా సమితి సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం నాటి స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను కలిసి కమ్యూనిస్ట్ నేతలు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేత రెడ్డిపల్లి మాట్లాడుతూ చోడవరం మేజర్ పంచాయతిలో రూ. 20 లక్షలకు పైబడి జరిగిన అవినీతి కుంభకోణంపై జిల్లా అధికారుల చేత ఎంక్వయిరీ చేయించి, పంచాయతీ సొమ్ము రికవరీ చేయాలన్నారు. దీనిపై పలుమార్లు పంచాయతి సెక్రటరీకు ఫిర్యాదు చేసినప్పటికీ, తూతూ మంత్రంగా అబద్ధపు ఎంక్వయిరీ చేసి బిల్లు కలెక్టర్లపైన పోలీస్ కేసుని పెట్టామని పత్రికలకు తెలియజేసి పత్రికల ద్వారా ప్రజలకు అబద్ధపు మాటలు చెబుతూ నెట్టుకొస్తున్నారు అని తెలిపారు. ముందస్తుగా పంచాయతి కార్యదర్శి పై క్రిమినల్ చర్యలు చేపట్టాలని, అదే విధంగా ఇంటి పన్నులు వసుల్లో అవినీతికి పాల్పడిన బిల్లు కలక్టర్లపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని, అవినీతికి పాల్పడి, స్వాహా చేసిన సొమ్మని పంచాయతి కార్యాలయానికి జమచేసి పంచాయతిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన వారిలో ఏ.ఐ.టి.యు.సి. నాయకులు కొన లక్ష్మణ్, చోడవరం సి.పి.ఐ. సమితి సభ్యులు నేమాల హరి, మహిళా సంఘం సభ్యురాలు నాగమణి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామ్రాజ్యవాద ప్రేరేపిత యుద్ధాలు వద్దు ప్రపంచ శాంతి కావాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అమెరికా మద్దతుతో పాలస్తీనా పై ఇజ్రాయిల్ సాగిస్తున్న యుద్ధాన్ని ఆపి, కాల్పుల విరమణ పాటించాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ పేర్కొన్నారు అలాగే ఈ శాంతి ర్యాలీలో వైజాగ్ లో ఉన్న ముస్లింలు జై భీమ్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ శాంతి ర్యాలీలో మద్దిలపాలెం మంగాపురం కాలనీ తారా మసీద్ కమిటీ పెద్దలు తార యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జర్నలిస్టులా?, కార్యకర్తలా? దేనికి పాలాభిషేకం?

1. జర్నలిస్టులు 150 మందికి పైగా కోవిడ్ తో చనిపోతే ఐదు లక్షలు పరిహారం ఇస్తామని జీవో విడుదల చేసి కూడా ఇవ్వనందుకా?

2)అక్రిడేషన్ల విషయంలో కఠిన నిబంధనలు పెట్టి ఎక్కువ మందికి అక్రిడేషన్లు రాకుండా చేసి వారికి ఇళ్ల స్థలాల అర్హత లేకుండా చేసినందుకా?

3)జర్నలిస్టులు ఇళ్ల స్థలాలను సుదీర్ఘకాలంగా పోరాడి సాధించుకుంటే దానినొక భిక్షగా మార్చినందుకా?

3)ఎన్నికల మేనిఫెస్టోలో కూడా పెట్టి నాలుగున్నర ఏళ్లుగా అమలు చేయకుండా ఎన్నికల ముందు గుర్తొచ్చినందుకా? ఎన్నికలలోపే ఇచ్చే చిత్తశుద్ధి ఉందా?

3)ఏ ప్రభుత్వము చేయని విధంగా జర్నలిస్టు యూనియన్ లను అక్రిడేషన్ కమిటీలతో సహా ఏ కమిటీలలో ప్రాతినిధ్యం లేకుండా చేసినందుకా?

3)పొరుగు రాష్ట్రాలలో సీనియర్ జర్నలిస్టులకు పదివేల వరకు పెన్షన్ ఇస్తుంటే మన రాష్ట్రంలో కనీసం పట్టించుకోనందుకా?

కోవిడ్ సమయంలో జర్నలిస్టులకు కనీస సహాయం చేయనందుకా?

జర్నలిస్టులపై దాడులు నివారణకు కమిటీలు వేయ నందుకా, వారికి రక్షణ కల్పించనందుకా?

.3) స్థానిక పత్రికలకు యాడ్స్ విడుదల చేయకుండా వాటి గొంతు నొక్కుతున్నందుకా?

3)రాజ్యాంగం ఇచ్చిన హక్కుతో జర్నలిస్టులు ప్రజా శ్రేయస్సుకు కట్టుబడి స్వతంత్రంగా ఉండాలా? లేదా? రాజకీయ పార్టీలకు కార్యకర్తల మాదిరిగా వ్యవహరించడం సబబా?

పోరాడి సాధించుకున్నందుకే సంబరాలు కావాలి గాని, ఇది మన హక్కు అనే విషయాన్ని మరిచిపోయి,ఎవరో దయతో ఇచ్చిందిగా భావించి ఆత్మగౌరవాన్ని చంపుకుందామా?

# సమ్మిళిత వృద్ధిలో వికలాంగుల భాగస్వామ్యం !



భారతదేశ జనాభాలో సుమారు 2 శాతం మంది వికలాంగులు ఉన్నట్లు తెలుస్తోంది. దేశ సమ్మిళిత అభివృద్ధిలో వీరి పాత్ర సముచితంగా ఉండాలని పలు నివేదికలు చెబుతున్నాయి. చిన్న చిన్న లోపాలు, అంగవైకల్యం ఉన్నంత మాత్రాన వీరి పట్ల ఎవరూ వివక్షత చూపరాదు. పైగా వివక్షతో వ్యవహరించడం నేరమని కూడా గ్రహించాలి. అంతదాకా ఎందుకు! ఇటీవల చైనాలో జరిగిన పారా ఆసియన్ క్రీడలలో తమ క్రీడా నైపుణ్యాలు, సామర్థ్యాల ద్వారా మన దేశానికి 111 పతకాలు సాధించి దేశ గౌరవాన్ని ఇనుమడింపచేశారు. దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటారు.

దేశ ఆర్థికాభివృద్ధికి కేంద్రాలైన పరిశ్రమలు, కార్యాలయాలు, ఉద్యోగ ఉపాధి కేంద్రాలలో వీరికి అవకాశాలు చాలా తక్కువగా ఉంటున్నాయి. మొత్తం వికలాంగులలో కేవలం 36 శాతం మాత్రమే పనిలో భాగస్వాములుగా వున్నారు. ఈ 36 శాతంలో పురుషులు 47 శాతం కాగా, మహిళలు కేవలం 23 శాతంగా ఉన్నారు. ఇక్కడ కూడా లింగ వివక్షత స్పష్టంగా కనిపిస్తుంది. అంతేకాకుండా వికాలంగులల్లో గ్రామీణ ప్రాంతాలలో 25 శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతుండగా, పట్టణ ప్రాంతాల్లో కేవలం 16 శాతం మంది మాత్రమే ఉపాధి అవకాశాలు పొందుతున్నారని నివేదికలు చెబుతున్నాయి.

కార్పొరేట్/ప్రైవేటు రంగంలో వికలాంగులకు సరైన ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటం లేదు. ప్రతీ 100 మంది వికలాంగులలో నలుగురు ప్రభుత్వ రంగంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందుతుండగా, కార్పొరేట్ రంగంలో కేవలం 1 శాతానికి మాత్రమే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించటం అత్యంత బాధాకరమైన విషయం. భారతదేశంలో వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం 'రైట్స్ ఆఫ్ పర్సన్స్ విత్ డిజబిలిటీస్ యాక్ట్-2016'' ఏర్పాటు చేశారు. అయినప్పటికీ ప్రైవేటు రంగంలో, సమాజంలో వీరికి సరైన సదుపాయాలు అందుబాటులోకి రాలేదు. అవిద్య, నైపుణ్యాల లేమి, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో వెనుకబాటుతనం, చిన్నచూపు, వివక్షత వంటి కారణాల వల్ల వికలాంగులు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందిపుచ్చు కోలేకపోతున్నారని 'ఆక్స్‌ఫామ్-2019' నివేదిక తెలుపుతోంది.

వీరికి పని ప్రదేశాలు అందుబాటులో లేకపోవడం, రవాణా సౌకర్యాలు లేకపోవడంతో కార్మికశక్తిలో భాగం కాలేకపోతున్నారు. కార్పొరేట్ వ్యక్తులు తమ కంపెనీల సి.యస్.ఆర్ నిధులు కూడా సరిగ్గా ప్రాధాన్యతా క్రమంలో ఖర్చు చేయటం లేదు. వీరికి విద్యా సౌకర్యాలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. మరి భవిష్యత్తులో మన దేశాన్ని మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందిస్తామని ప్రధాని నరేంద్ర మోడీ అండ్ కో గొప్పగా చెప్పుకోవడాన్ని ఏవిధంగా చూడాలి? దేశంలో రెండు శాతంగా ఉన్న వికలాంగుల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా చదువుతో పాటు నైపుణ్యాలు అభివృద్ధికి శిక్షణ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ రంగంలో లాగా ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ అమలు జరిగేలా చూడాలి. బడ్జెట్లో వీరికి నిధుల కేటాయింపులు పెంచాలి. స్టార్టప్, చిన్న పరిశ్రమలు స్థాపనలో వీరికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఒకేషనల్ కోర్సులు అందుబాటులోకి తేవాలి. వీరికి అనుకూలంగా పని గంటలు ఏర్పాటు చేయాలి. చట్టాలు సక్రమంగా అమలు చేయాలి. మీడియా, సమాజం కూడా వికలాంగులకు బాసటగా నిలవాలి. దేశ కార్మిక శక్తిలో వికలాంగులకు సముచిత స్థానం కల్పించటం ద్వారానే సమ్మిళిత అభివృద్ధి మరింత మెరుగు పడుతుంది.

# ప్రజాసంకల్పయాత్రకు ఆరు సంవత్సరములు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలోని నక్కపల్లి లో నేడు వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు ఆరు సంవత్సరంల పూర్తి అయిన సందర్భంగా వైయస్సార్ పార్టీ కోఆర్డినేటర్ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వైయస్సార్ పార్టీ రామకృష్ణ మాట్లాడుతూ సీఎం జగన్ మెహన్ రెడ్డి ప్రజలు కష్టాలు ప్రజా సంకల్ప పాదయాత్ర లో తెలుసు కుని అందుకు తగ్గట్లు గా ఎన్నికలు మేనిఫెస్టో పెట్టి అవన్నీ నెరవేర్చరని అలాంటి నాయకుడు ను మళ్ళీ గెలిపించండి అని అన్నారు వైసీపీ నాయకులు మండల వైస్ ఎంపీపీ నానాజీవీసం రాజు మన బాల తాతారావు గొర్ల గోవిందు మల్లి అబ్బాయి కొల్నాటి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# అనాథలను ఆదుకున్న వారియర్స్ ట్రస్ట్



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** నిరుపేదలను ఆదుకోవడంలోనే గాక అంగ వికలాంగులను ఆదుకోవడం లోనూ చేయూత వారియర్స్ ట్రస్ట్ ఉదారతను చాటుకుంటుంది. గ్రామంలోని సాయి నగర్ వీధికి చెందిన కిల్లో చంద్రమోహన్ నాయుడు. గత కొన్నేళ్లుగా అనారోగ్యం బారినపడి నరాల బలహీనత కారణంగా ఇంటికే పరిమితం అయ్యాడు. విద్యలోనే గాక, చదరంగంలోనూ ప్రతిభ చూపే చంద్రమోహన్ కొన్నేళ్లపాటు చింతపల్లిలో సాక్షి దినపత్రికలో పాత్రికేయుగా పనిచేశారు. భార్య ముగ్గురు పిల్లలు కలిగిన ఈయనను విధి ఆడిన వింత నాటకంలో నరాల బలహీనత అనే వింత వ్యాధి సోకి ఆయనను ఇంటికే పరిమితం చేసింది. ఈయన సతీమణి ఆశా కార్యకర్తగా నియమింపబడి భర్త (పతి)తోపాటు ముగ్గురు పిల్లలను చూసు కుంటుంది. ఈ క్రమంలో చంద్రమోహన్ కు వ్యాధి తీవ్రత పెరుగుతూ రావడంతో నడవలేని స్థితికి చేరుకున్నాడు. ఈ క్రమంలో కుటుంబ పోషణ భారమైంది. ఆ కుటుంబ పరిస్థితి తెలిసిన విశాలాంధ్ర పాత్రికేయుడు షేక్ ఖాసిం వల్లి చేయూత వారియర్స్ ట్రస్ట్ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లడంతో చేయూత వారియర్స్ కుటుంబం తరుపున కిల్లో చంద్రమోహన్ కుటుంబానికి ప్రతి నెల 1000 రూపాయల ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావడమే గాక, ఆదివారం ఆ కుటుంబానికి వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కుటుంబానికి ప్రతీ నెల చేయూత వారియర్స్ ట్రస్ట్ ద్వారా వెయ్యి రూపాయలు అందించడం గాని, వెయ్యి రూపాయల నిత్యావసర సరుకులు సమకూర్చడం గాని చేసేందుకు తమ ట్రస్ట్ నిర్ణయం తీసుకుందని, ఒక కుటుంబానికి చేయూత అందించే కార్యక్రమానికి సభ్యులందరూ సహకరించినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ట్రస్ట్ చైర్మన్ దూనబోయిన రమణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఈరెల్లి రాజేష్, బిలాస్కర్, చంద్రమోహన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీసు బలగం తో హేటరో పైపు లైన్లు పెంపు



**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం లో హేటరో డ్రగ్స్ కంపెనీ కోర్టులో కేసులు విచారణ లో ఉంటుండగా చట్టాలను ఉల్లంఘించి పెద్ద ఎత్తున పోలీసులను మోహరించి దౌర్జన్యం గా హెటిరో డ్రగ్స్ యాజమాన్యం పైపులైను వేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు ఆవేదన వ్యక్తంచేశారు. హెటిరో కంపెనీ కి కేవలం సిఆర్ జెడ్, కాలుష్య నియంత్రణ మండలి అనుమతులు మాత్రమే ఉన్నాయి సముద్ర తీరంలో ఉన్న అటవీ భూములలో పైపులైను వేయడానికి నేటికి కూడా పైపులైను వేసుకోవడానికి అటవీశాఖ అనుమతులు ఇవ్వలేదు. వారు కంపెనీ నుండి సముద్ర తీరం వరకు పైపులైను వేయాలంటే పూర్తిగా ప్రభుత్వ భూములలో నే వేయాల్సి ఉంది కానీ నేటికి కూడా ప్రభుత్వ హెటిరో డ్రగ్స్ కంపెనీ కి భూములు కేటాయింపులు చేస్తూ ఏ విధమైన జీఓలు,ఆదేశాలు జారీ చేయలేదని తెలిపారు.

హెటిరో డ్రగ్స్ కంపెనీ కి సిఆర్ జెడ్ వారు పైపులైను వేసుకోవడానికి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని కోరుతూ గౌరవ జాతీయ హరిత ట్రిబ్యునల్ తేదీ 16-2-2023న అప్పీల్ నెంబర్ 4 ఆఫ్ 2023 గా పిటిషన్ వేయడం జరిగింది ప్రస్తుతం కేసు కోర్టులో విచారణ లో ఉంది. కేసు విచారణలో ఉంటుండగా ఈవిధంగా దౌర్జన్యం గా అధికారాన్ని అడ్డుపెట్టు కుని, పోలీసులను మోహరించి పైపులైను వేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తు న్నాము,మాకు న్యాయం పైన చట్టాలపైన గౌరవం ఉందని, న్యాయస్థానం మాకు న్యాయం ఒస్తుందని నమ్మకం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాజయ్యపేట శాఖ కార్యదర్శి ఎం.మహేష్ బాబు, జీ.సోమేశ్వరరావు, కె.కాశీ, పి.రమణ, కె.భూలోక, వి.అప్పారావు, సి.హెచ్.సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌కు గుడివాడ దళిత మహిళ పిండ ప్రదానం



**కృష్ణా జిల్లా, (విశాఖ సమాచారమ్):** సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి గుడివాడ దళిత మహిళ పిండ ప్రదానం కలకలం రేపుతోంది. దళితులపై మూత్ర విసర్జన చేస్తున్నా పట్టించుకోని సీఎం జగన్మోహన్ రెడ్డికి పశువుల అశుద్ధంతో దళిత మహిళ పిండ ప్రదానం చేసింది. దళిత మహిళా నేత అసిలేటి నిర్మల గుడివాడ పెద్ద కాలవ సెంటర్లో సీఎం జగన్ ఫ్లెక్సీకి చెప్పుల దండ వేసి పిండ ప్రదానం చేసింది. సీఎం జగన్ మోహన్ రెడ్డి, దళితుల సోదరుడుగా, మేనమామగా, బిడ్డగా చచ్చిపోయాడని ఈ సందర్భంగా దళిత మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్రంలో దళితులపై యదేచ్ఛగా దాడులు జరుగుతున్నాయని.. దళిత బిడ్డని చెప్పుకుంటున్నజగన్ రెడ్డి, తమపై జరుగుతున్న దాడులను కనీసం ఖండించలేకపోతున్నారంటూ దళిత మహిళ అసిలేటి నిర్మల మండిపడింది.

## నావిలువెంత?

ఐదేళ్ళుగడవటానికి ఆరునెలలే
సమయం! ఎన్నికలు! ఎన్నికలు,
ఎన్నికలలో...
గెలుపు కోసం ఉవ్విళ్ళూరుతున్నారు
ఎన్నికల పోటీల్లో గెలుపుపై గుర్రాలస్వారీ!
నాప్రాణలకు సంకటం!
మద్యం, మగువ, ధనం, ప్రలోభాలు
ధనంక్ష్మి రోడ్లపై భరతనాట్యం!
నన్నుహస్తగతంచేసుకోవటానికి
ఎన్నో చిట్కాలు, ఆశలు, ఆశయాలు
రూ.1000/- యిస్తానని ఒకడు
రూ.5000/- యిస్తానని మరొకడు
టి.వి.కావాలని యింకొకడు
ఫ్రిజ్ కావాలని మరొకడు
వెండి, బంగారాలు, యిళ్ళ స్థలాలు
గ్యాసు సిలెండర్లు, పెంచే ఫించన్లు
నిరుద్యోగ జీవనభృతి, యింటింటికి
చీరెలు, నగలు, స్కూటర్లు, కార్లు
సామాన్యప్రజలకి వేసే ఎర!
ఎన్నికయ్యాక బలప్రదర్శనకు
ఎం.ఎల్.ఎ, సీటుకి, ఎం.పి.సీటుకి
ముఖ్యమంత్రి పదవికి కోట్లు
ఖర్చు చేసే నాయకుల్ని అడగాలి
నావిలువ పెంచుకుంటూపోతే
నాకే అర్థం కావటలేదు నావిలువేంటో?
నా పేరు "ఓటు" విలువెంతో తెలియని
అయోమయం లోటు!

జీఎస్‌కె సాయిబాబా
సెల్: 7416511995

## నేటి భారతీయ బ్యాంకులు".

సామాన్య ప్రజానీకానికి బ్యాంకులపై ఆశ సన్నగిల్లింది.

బ్యాంకులు కూడా వినియోగదారుని పట్టించు కోవడం లేదు. అనేక ఆంక్షలు. వినియోగదారునికి స్వేచ్ఛ హరిస్తున్నారు.

అభద్రతా భావం వినియోగదారునిలో పెరిగింది, రిజర్వు బ్యాంకు ఆధిపత్యం మూలంగా.

అటు కార్పొరేట్ రంగ బ్యాంకులపై, ఇటు కోఆపరేటివ్ రంగ బ్యాంకులపై కూడా అనేక ఆంక్షలు విధిస్తూ వినియోగదారుల నమ్మకాన్ని వమ్ము చేస్తూ వారి నడ్డి విరుస్తున్నాయి.

ఓ ప్రక్క వడ్డీలపై కోత, మరో ప్రక్క జమలు, విత్డ్రాల్స్‌పై ఆంక్షలు.

గతంలో లేని పరిస్థితులు నేడు ప్రస్ఫుటం.

సామాన్యుని వెన్ను విరుస్తున్నారు.

టిడిఎస్ అమలు. పెన్షన్ పొందని విశ్రాంత ఉద్యోగులను పట్టించుకోని ప్రభుత్వం.

బ్యాంకుల ఋణ ఎగవేత దారులకు, పెద్ద పీట, సడలింపుల వర్తింపు, వారికి రుణాల రద్దు.

సామాన్య వినియోగ దారునికి వడ్డింపు.

ఇదంతా చూస్తుంటే ప్రభుత్వాలు, సంపన్నులను మరింత సంపన్నులను చేయడం కోసమే అన్న భావన కలగక మానదు.

అందుకే ప్రతీ ఐదు సంవత్సరాలకు పాలించే పాలకులను తప్పని సరిగా మార్చాలి.

అప్పుడే వళ్ళు దగ్గర పెట్టుకుని పాలిస్తారు.

నేడు బ్యాంకులన్నీ ఖాళీ గా కానవస్తున్నాయి. కారణం పాలకుల నిర్ణయాలు.

డా. నండూరి రామకృష్ణ

## 10 కోట్లతో నూకాంబిక ఆలయం పునర్నిర్మాణం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి శ్రీ నూకంబిక అమ్మవారి దేవస్థానం నూతన ఆలయ నిర్మాణ పనుల్లో భాగంగా.. దేవాలయ పుర్వాలయం, అంతరాలయం ల రాతి నిర్మాణం కోసం 5 లేయర్ల రాతి శిలలు గుంటూరు జిల్లా, చిలకలూరిపేట నుంచి సోమవారం దేవాలయానికి చేరుకున్న సందర్భంగా వాటికి పూజలు నిర్వహించినట్టు చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈ ఓ బండారు ప్రసాద్ లు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి, స్థానిక శాసనసభ్యుడు గుడివాడ అమరనాథ్ సారథ్యంలో.. తిరుమల తిరుపతి దేవస్థానం నిధులు కోటి ఏభై లక్షలు, నూకాంబిక దేవస్థానం నిధులు మరో ఎనిమిదికోట్ల ఏభై లక్ష రూపాయిలతో కలిపి మొత్తం పదికోట్ల వ్యయం తో అద్భుతంగా నిర్మాణం చేస్తున్నట్టు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, కొండూరి రవీంద్ర, పాము అనురాధ సన్నిబాబు, పీలా లక్ష్మి శ్రీనివాస్, ఆడారి ఉమా శ్రీనివాసరావు, మల్లవరపు ఈశ్వర్రావు,గొల్లవిల్లి నర్సింగరావు,యనమండ్ర శ్రీనివాస్, సిబ్బంది వేగి మురళి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి






విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలలో మౌలిక సదుపాయాలను మెరుగు పరచడానికి అనేక కార్యక్రమాలు చేపట్టామని రౌండ్ టేబుల్ ఇండియా ఏరియా 9 చైర్మన్ విక్రాంత్ హనుమంతు తెలిపారు. సోమవారం విశాఖపట్నం శ్రీకృష్ణ విద్యామందిర్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్య ద్వారా స్వేచ్ఛ అనే లక్ష్యంతో దేశవ్యాప్తంగా తరగతి గదులు, మరుగుదొడ్లు నిర్మించడం, దేశంలోని పాఠశాలల్లో తాగునీటి సౌకర్యాలు, లైబ్రరీలు, సైన్స్ ల్యాబ్‌లు, శానిటరీ ప్యాడ్ డిస్పెన్సర్‌లు తదితర మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు.ఆర్థిక మరియు పరిపాలనా పరిమితుల కారణంగా మౌలిక సదుపాయాలు లేని పలు ప్రభుత్వ ప్రవేట్ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు.కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా గత 22 సంవత్సరాలలో రౌండ్ టేబుల్ ఇండియా 3616 ప్రాజెక్టులలో 8665 తరగతి గదులను నిర్మించి 9.53 మిలియన్లకు పైగా పేద పిల్లల జీవితాల్లో వెలుగులు నింపినట్లు తెలిపారు. 138కి పైగా నగరాలు, పట్టణాలలో విస్తరించిన రౌండ్ టేబుల్ ఇండియా విద్యార్థుల్లో చిరునవ్వులు, వినోదం పంచాలనే సదుద్దేశంతో ప్రఖ్యాత సినీపోలిస్ సంస్థ సహకారంతో సినీపోలిస్ ఉచిత సినిమా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.2014 సంవత్సరంలో 16 నగరాల్లో 5,108 మంది పిల్లలకు, 2015 లో 16 నగరాల్లో 3,783 మంది పిల్లలకు 2016 లో 12 నగరాల్లో 3,019 మంది పిల్లలకు,2017 లో 25 నగరాల్లో 5,458 మంది పిల్లలకు, 2018 లో 17 నగరాల్లో 5,016 మంది పిల్లలకు,2019 లో 22 నగరాల్లో 6,500 మంది పిల్లలకి ,2022 లో 23 నగరాల్లో 6,500 మంది పిల్లలకు చితంగా సినీపోలిస్ లో సినిమాలు చూపించి వారిలో ఆనందం నింపినట్లు తెలిపారు.ఈ సంవత్సరం సినీపోలిస్ ఉచిత సినిమా దినోత్సవంలో భాగంగా 10,000 మంది పిల్లలకు వినోదం అందచేస్తున్నామని విక్రాంత్ హనుమంతు తెలిపారు.

ఈ సమావేశంలో రౌండ్ టేబుల్ ఇండియా ఏరియా 9 వైస్ చైర్మన్ మక్సూద్ అహ్మద్, గత ఏరియా కార్యదర్శి సందీప్ రెడ్డి, ఇతర సంస్థ సభ్యులు పాల్గొన్నారు.సమావేశం అనంతరం రెండువందలమంది శ్రీకృష్ణ విద్యామందిర్ విద్యార్థినీ,విద్యార్థులను సినీపోలిస్ ఉచిత సినిమా దినోత్సవానికి బస్సులలో తరలించారు.

# నా బెయిల్ రద్దు చెయ్యాలని పురందేశ్వరి చెప్పడంలో అర్థమే లేదు



ప్రకాశం, (విశాఖ సమాచారమ్): బీజేపీ ఏపీ చీఫ్ పురందేశ్వరి తన బెయిల్ రద్దు చెయ్యాలని చెప్పడంలో అర్థం లేదని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. పురంధేశ్వరి ఆలోచనా విధానంలో పొరపాటు ఉందన్నారు. రిఫామ్స్ తీసుకువచ్చి త్వరితగతిన కేసులు పరిష్కరించాలన్నది బీజేపీ చేతుల్లోనే ఉందన్నారు. త్వరితగతిన పరిష్కరించడానికి ఆస్తి కాదన్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలులో ఏపీ ముందంజలో ఉందన్నారు.

ఓటర్లే దీనికి తీర్పు ఇస్తారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఏపీలో టీడీపీ, జనసేన కలిసి పోటీ చేస్తామని చెబుతున్నారని తెలిపారు. తెలంగాణాలో బీజేపీ, జనసేన కలిసి పోటీ చేస్తున్నాయన్నారు. విలువలు లేని పొత్తులు రాజకీయాల్లో చూస్తున్నామన్నారు. వైసీపీ ఒంటరిగానే పోటీ చేస్తోందన్నారు. ఒంగోలులో నకిలీ స్టాంపుల కుంభకోణంలో ఉన్న వారందరనీ పోలీసులు అరెస్టు చేస్తారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.












# పదో తరగతి అర్హతతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు

అభ్యర్థుల వయో పరిమితి: సెక్యూరిటీ అసిస్టెంట్ పోస్టులకు 27 ఏళ్లు మించరాదు. ఎంటీఎస్ పోస్టులకు 18 నుంచి 25 ఏళ్లుగా నిర్ణయించారు. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు చొప్పున వయో పరిమితిలో సడలింపు ఇచ్చారు.

వేతనం: సెక్యూరిటీ అసిస్టెంట్- మోటార్ ట్రాన్స్‌పోర్టు పోస్టులకు రూ.21,700- రూ.69,100బీ మల్టీ టాస్కింగ్ స్టాఫ్ పోస్టులకు రూ.18వేలు నుంచి రూ.56,900

అక్టోబర్ 14 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తారు. నవంబర్ 13 తుది గడువు.

దరఖాస్తు రుసుం: జనరల్/ఓబీసీ/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.500 (పరీక్ష ఫీజు 50, రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ ఛార్జి రూ.450). ఎస్సీ/ఎస్టీ/పీడబ్ల్యూడీ/మహిళా అభ్యర్థులకు రూ.450 (పరీక్ష ఫీజు మినహాయింపు)

ఎంపిక ప్రక్రియ: రాత పరీక్ష (ఆబ్జెక్టివ్), (డిస్క్రిప్టివ్ విధానం), డ్రైవింగ్ నైపుణ్యాలు, ఇంటర్వ్యూ, ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: ఏపీలో అనంతపురం, చీరాల, గుంటూరు, కడప, కాకినాడ, కర్నూలు, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరంబీ తెలంగాణలో హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్, వరంగల్ అర్బన్.






# జగనన్న ఆరోగ్య సురక్ష నిరంతరం కొనసాగాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఇది సాధారణ వైద్య శిబిరం మాదిరిగా కాకుండా పేదల ముంగిటకే వైద్యం అందించే భావనతో కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలిపారు. దీని ప్రాధాన్యతను జిల్లా కలెక్టర్లు గుర్తెరిగి, దీన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలని కోరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి జెఎఎస్ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జెఎఎస్ కార్యక్రమం క్రింద ప్రతి ఇంటిని సందర్శించి రోగుల వివరాలు సేకరించి, వారికి అవసరమైన వైద్యాన్ని, చికిత్సను వారి ముంగిట అందించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటివరకు 4 విడతలు పూర్తికాగా, ప్రస్తుతం 5వ విడత నిర్వహించుకుంటున్న సంగతిని సిఎం గుర్తుచేశారు. సరైన చికిత్సలు అందు బాటులో లేకపోతే, రూ.500/- లు నగదు ఇచ్చి దగ్గరలో గల ఆసుపత్రికి పంపాలని సూచించారు. అక్కడ రోగికి వైద్యం అందుతున్న తీరును గమనించాలని, చికిత్స అనంతరం అవసరమైన మందులను ఇచ్చి రోగి ఇంటికి చేర్చాలన్నారు. రోగికి అందించే వైద్యం, చికిత్స, మందులు పంపిణీ పట్ల సంతృప్తి వ్యక్తం చేసేలా ఉండాలని,ఆ దిశగా దృష్టి సారించాలని సిఎం అధికారులను కోరారు. అవ్వా తాతలకు నిర్వహించే శస్త్ర చికిత్సలు నాణ్యతతో కూడుకున్నవై ఉండాలని, రోగుల అవసరాలను బట్టి ఏడాది వరకు మందులను ఆరోగ్యశ్రీ ద్వారా పొందేలా అవకాశం కల్పించడం జరిగిందన్నారు. దిశా మాదిరిగా జెఎఎస్ యాప్ ను రూపొందించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ దీన్ని ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. ఇది నిరంతరం కొనసాగుతుందని,వారానికి మండల స్థాయిలో నాలుగు, అర్బన్ ప్రాంతంలో ఒక శిబిరం ఏర్పాటుకావాలన్నారు. డిసెంబరు మాసంతో దాదాపు అన్ని పూర్తవుతాయని, జనవరి 2024 నుండి మరలా ప్రారంభం అవుతుందని చెప్పారు. ఆరోగ్యశ్రీ పట్ల ప్రజల్లో పూర్తి స్థాయిలో అవగాహన పెంపొందించాలని,ఆ దిశగా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. ఏ.మల్లిఖార్జున, జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డా. పి.జగదీశ్వరరావు, జి.వి.యం.సి అడిషనల్ కమీషనర్ మూర్తి,జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఎం. పోలినాయుడు, డి.ఎల్.డి.ఓ పూర్ణిమదేవి తదితరులు పాల్గొన్నారు.

# నాగుల చవితి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో గవరపాలెం దిబ్బవీధిలో వెలసిన శ్రీ నాగేంద్ర స్వామి వారి దేవస్థానం నందు ఈనెల 12వ తేదీ నుండి 17వ తేదీ వరకు నాగుల చవితి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్స్ ను వైసిపి పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర స్వామి దేవస్థానం అధ్యక్షుడు, బొడ్డేడ రోషన్, కోశాధికారి కొణతాల జగదీష్, పీలాగిరి త్రినాధ్, పి ఎస్ కే నాయుడు మల్ల తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, ,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676